## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతి ధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినవి. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు – " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులను కుదిపివేస్తాయి. సంపూర్ణ విశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించే కళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక–ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే రాస్తూ వచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభమువద్దు, నష్టమువద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తి వ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.


*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (0133)2460866, 2461955, 2460309*
*Phones: (0133) 2460866 E-mail :*
*shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*


మహాపూర్ణాహుతి పుస్తకమాల – 6

# పరివర్తన యొక్క గొప్ప క్షణములు



పండిత శ్రీరామశర్మ ఆచార్య

మనిషి విలువకు గీటురాయి అతని విజయాలు, యోగ్యతలు, అంతస్థులు కాక, అతని సద్భావనలు, సత్కర్మలు అని గుర్తిస్తాము

మహాపూర్ణాహుతి పుస్తకమాల -6

# పరివర్తన యొక్క గొప్ప క్షణములు

హిందీ మూలరచన :
వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట
**పండిత శ్రీరామశర్మఆచార్య**
అనువాదము :
**మంచెళ్ళ సీతామహాలక్ష్మి**
ఒంగోల్

ముద్రణ
**గాయత్రి చేతనా కేంద్రము**
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,
హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


1. పరివర్తనయొక్క గొప్ప క్షణాలు 1

2. విజ్ఞానము మరియు ప్రత్యక్షవాదములు మనలను నిజంగా సుఖపెడుతున్నాయా? 5

3. నీతిరహిత భౌతికవాదమునుండి పుట్టిన దుర్గతి 9

4. భౌతికవాదము యొక్క విపరీతధోరణులు 13

5. అసమంజసముయొక్క స్థితి మరియు సమాధానము 16

6. లేఖకుని నిజ అనుభవములు 21

7. త్రిధాభక్తి మరియు దానియొక్క అద్భుతశక్తి 29

8. నిజమైన ఆధ్యాత్మికవాదములో నిహితమైవున్న విలక్షణ శక్తి 36

9. భక్తితో కూడిన శక్తి 41

10. ఆశ్వాసన మరియు అనురాగము 49

11. నా భవిష్యవాణి 53


## క్రాంతిధర్మీ సాహిత్యము - యుగసాహిత్యము - 21వ శతాబ్దపు సాహిత్యము

క్రాంతిధర్మీ సాహిత్యము - యుగసాహిత్యము అనే పేరుతో విఖ్యాతి చెందిన ఈ పుస్తకమాల యుగద్రష్ట-యుగసృజేత, ప్రజ్ఞాపురుషుడైన పండితశ్రీరామశర్మఆచార్య ద్వారా 1989-90 మధ్యలో వారి మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒకే ప్రవాహము లాగ వ్రాయబడినది. సుమారు 20 చిన్న చిన్న పుస్తకాల యందలి సాహిత్యాన్ని గురించి పూజ్యగురుదేవులైన పండిత శ్రీరామశర్మ ఆచార్యులవారు ఈవిధంగా వివరించారు -' మా ఈ ఆలోచనలు క్రాంతి యొక్క బీజాలు. ఇవి కొంచెమయినప్పటికి ప్రపంచమంతా వ్యాపించి తమ ప్రతిభను చాటుతాయి. ప్రపంచపటా(మ్యాప్)న్నే మార్చివేస్తాయి. ఇప్పటివరకు వ్రాసిన సాహిత్యము యొక్క సారము ఇందులో వున్నది. జీవిత మంతా చేసినదీ ఇందున్నది. జీవితాన్ని మరియు చింతనను మార్చివేసే సూత్రములు ఇందున్నాయి. మా వారసులకు ఇది వీలునామా. ఇప్పటిదాకా వ్రాసిన సాహిత్యమును చదివినా, చదవకపోయినా ఇదిమాత్రము తప్పనిసరిగా చదవాలి. వీటిని చదవకుండా భగవానుని ఈ మిషనుగురించి మీరు అర్థము చేసుకోలేరు. ఇతరులకు వివరించలేరు. ప్రతి కార్యకర్తా నియమంగా దీనిని చదవాలి. జీవితములోకి దింపుకోవాలి, అనగా ఆచరించాలి. ఇది యుగనిర్మాణ యోజనకు చాలా అవసరము. అపుడే వారు రెండవ చరణములోనికి ప్రవేశించగలరు. ఇది ఈ యుగపు గీత. ఒకసారి చదివితే అర్థము కాదు. వందసార్లు

చదవాలి. వందమందిచేత చదివించాలి. మేము వ్రాశామంటే ప్రభావము లేదనుకోవద్దు. అలా జరగనే జరుగదు. అర్జునుని మోహము భగవద్గీతతో పోయింది. మీ మోహము ఈ యుగగీతతో పోతుంది. జీవితమంతటి మా సాహిత్యము ఈ శరీరపు బరువుకంటే చాలా అధికము. మా జీవితమంతా వ్రాసిన సాహిత్యాన్ని తక్కెడలో ఒక ప్రక్కనుంచి రెండవవైపు క్రాంతిధర్మీ సాహిత్యమును వుంచితే దీని బరువే అధికంగా వుంటుంది. మహాకాలుడే స్వయంగా నా వ్రేళ్ళు పట్టుకుని ఈ సాహిత్యాన్ని వ్రాయించాడు. దీనిని తగిన వెలకు అచ్చువేసి ప్రచారము చేయడానికి అందరికి అవకాశము కలదు. కాపీరైటు ఎవరికీ లేదు. నా జ్ఞానశరీరాన్ని, నా క్రాంతిధర్మీసాహిత్య రూపంలో జనులందరివద్దకు చేర్చే ప్రయాసను చేయండి.

**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/- లు    3 సం॥లకు : రూ 250/-లు

10సం॥లకు : రూ. 750/-లు    ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

**అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.**

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com



## 1. పరివర్తన యొక్క గొప్ప క్షణాలు

20 వ శతాబ్దం చివరకు వస్తూనే కాలం మారిపోయింది. ఒకప్పుడు సంవేదనలెంత సమర్థతను ప్రకటీకరించినాయంటే ద్రోణాచార్యుని మట్టిబొమ్మ ఏకలవ్యుని ధనుర్విద్యాపారంగతుని చేసినది. మీరాబాయియొక్క కృష్ణుడు ఆమె పిలుపు వింటూనే ఆవిడతోపాటు నాట్యము చేయడానికి వచ్చేవాడు. గాంధారి పతివ్రతా భావంతో ప్రేరితురాలై కళ్ళకు గంతలు కట్టుకున్నది. దానివల్ల కళ్ళకు ఎంతటి శక్తి వచ్చిందంటే ఆ దృష్టిపాతంవల్లనే దుర్యోధనుని శరీరము లోహసదృశమైపోయింది. అప్పుడు శాపాలు, వరదానాలు కూడా శస్త్రప్రహారము వలే మరియు అమూల్యమైన బహుమతుల వలె పనిచేసేవి. అవి భావ సంవేదనల చమత్కారములు. అవి ఒక సత్యముగా ఏ గీటురాయి ద్వారా పరీక్షించినా సరియైనవని నిర్ధారింపబడేవి.

ఇప్పుడు అంతా భౌతికజగత్తు మాత్రమే. ఆత్మ తిరోహితమైనది. శరీరము మరియు విలాస వైభవములే సమస్తముగా తయారయినాయి. ఇది ప్రత్యక్షవాదము. ఏదైతే గారడీవానివలె చేతులలో చూపించబడుతుందో, అదే నిజము. దేనికొరకు లోతుల్లోకి దిగి, పరిణామముకొరకు

ఎదురుచూడాలో, అదంతా అబద్ధము. ఆత్మ కనిపించదు. పరమాత్మకూడా ఫలానా శరీరమును ధరించి, ఫలానాచోట కూర్చొని మరియు ఏదో హడావిడి చేస్తూవుండటము కనిపించదు, ఈ కారణంగానే ఈ రెండిటికి గౌరవమర్యాదలు సమాప్తమైపోయాయి.

భౌతికవిజ్ఞానము ప్రత్యక్షవాదం మీద ఆధారపడియున్నది. కనుక ప్రత్యక్షంగా కనిపిస్తున్నదే నిజమని అంగీకరిస్తున్నారు. చేతన మరియు శ్రద్ధలకి ఒకప్పుడు శక్తిగా ప్రామాణికత వుండేదేమో కానీ ఇప్పుడు మీట నొక్కగానే ఫ్యాన్ తిరగడము, లైటు వెలగడము వలె ప్రత్యక్షంగా కనిపించకపోవడం వల్ల దానిని విశ్వసించుటలేదు. ప్రత్యక్షంగా కనిపించనిది అంగీకరించబడదు, భౌతికవిజ్ఞానమునకు ఇదే గీటుఱాయి. ఈ ఆధార పరివర్తన వల్ల ఒక లాభమైతే వచ్చినది అది, గ్రుడ్డినమ్మకాలకు, మూఢాచారాలకు అవకాశం లేకుండా పోవడము మరియు హాని ఏమిటంటే నీతి, ఆదర్శవాదము, ధర్మధారణలనుకూడా వదిలివేయటం. ఇందుచేత మానవీయ గరిమకు అనురూపమైన క్రమశిక్షణకూడా దాదాపు సమాప్తమైపోతున్నది.

నూతన మాన్యతల ననుసరించి మనుషిని ఒక నడిచే మొక్కగా అంగీకరించారు. అంతేకాక మానవుడు



మాట్లాడటమనే అధిక విశేషత గల పశువు అని అంగీకరించబడ్డాడు. ప్రాణివధలో ఏ నిర్దయత, కాఠిన్యములను ఆరోపించి ప్రజలు అనుచితము, అధార్మికము అని అంటున్నారో, అది ఇప్పుడు సరియైనది కాదు అనిపిస్తున్నది. సొరకాయ, వంకాయలాగే పశుపక్ష్యాదులనైనా మాంసాహారానికి వుపయోగించవచ్చు. ఇతరుల బాధ మనము స్వయంగా అనుభవించలేకపోతే మరియు మాంసాహారంలో ప్రోటీనులు అధింకగా వున్నాయి, అది శరీరానికి లాభము కలుగజేస్తుంది అనే విషయము ప్రత్యక్షవాదులు చెబుతున్నప్పుడు, ఎవరైనా ప్రాణివధవల్ల నీతియొక్కఅనుశాసనము చెడిపోతుంది, భావనలు విచలితమౌతాయి అని అంటే ఎందుకు ఆపుతారు? సరిగ్గా ఇదే మాట ఇతర మానవమర్యాదలకు సంబంధించికూడా వుంటుంది. అపరాధముల ద్వారము తెరవబడటానికి కారణము- దానిలో ఇతరులకు మాత్రమే హాని కలుగుతుంది, తనకు మాత్రము తక్షణ లాభము కలిగే అవకాశము లభిస్తుంది - అనిపించడం. అన్య ఆలోచనలలో కూడా పశుప్రవర్తనలను అలవర్చుకొనే విషయంలో ఇవ్వబడుతున్న తర్కము, అందిస్తున్న ప్రతిపాదనల ప్రకారము యౌనసదాచారముకొరకు ఎవరిపైనా వత్తిడి పడటం లేదు. ఈ విషయంలో పశువులు సర్వదా

స్వతంత్రంగా వుంటాయి, మరి మనుష్యులకుమాత్రమే ఎందుకు ప్రతిబంధకాలుండాలి? జీవజగత్తులో ఎప్పుడైతే ధర్మము, కర్తవ్యము వంటి ఆచారాలు లేనప్పుడు మనిషిమాత్రము ఆ జంఝాటంలో తననుతాను ఎందుకు బంధించుకోవాలి? పెద్ద చేప చిన్న చేపను తింటున్నప్పుడు, పెద్ద పక్షులు చిన్న పక్షులమీద ఆక్రమణ చేయటానికి సంకోచించనప్పుడు, చిరుత, లేడివంటి చిన్న ప్రాణులను వేటాడుతున్నప్పుడు, మరి సమర్థుడైన మనుషిమాత్రము అసమర్థులైనవారిని పీల్చివేయడానికి ఎందుకు వెనక్కు తగ్గాలి?

ప్రత్యక్షవాదము, భౌతికవిజ్ఞానాలు మనిషి సౌకర్యములను పెంచుటకు ఎన్నో క్రొత్త విధానాలనందించాయి. అప్పుడు వాటి ఉపయోగము మరియు యదార్థతల మీద ఎవరికైనా ఎందుకు సందేహము కలుగుతుంది. అలాంటప్పుడు ఆత్మ, పరమాత్మ, కర్మ, కర్తవ్యము, పుణ్యపరమార్థముల వంటి ఆదర్శాల ఆధారంగా ఏదైనా లాభము చేతికి అందకపోయినట్లయితే తాత్కాలిక నష్టములను ఇచ్చే ఈ బంధనాలను ఎందుకు పాటించాలి? సమర్థులు దీని కారణంగానే బాధకు, శోషణలకు బలౌతున్నారు.



## 2. విజ్ఞానము మరియు ప్రత్యక్షవాదములు మనలను నిజంగా సుఖపెడుతున్నాయా?

కాలం యొక్క మార్పు, వైజ్ఞానిక ఉపలబ్ధులను తర్కము యొక్క ఆధారముగా నేర్చుకొనుట లాభదాయకమని అనిపించినప్పుడు దాని స్థానములో ఆస్తిక, ఆధ్యాత్మిక మరియు ధార్మిక దృష్టిలో ఎంత పొగడదగినదైనా తపస్సు, సంయమము, పరమార్థము వంటి ప్రామాణికతలను స్వీకరించనవసరము లేదు. ఎందుకంటే తాత్కాలిక లాభదృష్టితో చూస్తే వాని కారణంగా నష్టమే జరుగుతుంది.

నూతన సమయము యొక్క నూతన తర్కములు - అపరాధులు, స్వేచ్ఛాచారులు మొదలుకొని గాలివాటానికి అనువుగా మారిపోయే మనీషీల వరకు ఒకేలాగా అనుకూలంగా వుంటాయి. ఆదర్శములను అంగీకరించడంలో సౌకర్యమనిపిస్తే ప్రతివొక్కడూ దానిని ఎందుకు స్వీకరించడంలేదు? ఆవైపు ఎందుకు నడవడం లేదు? 'మనీషి నీత్సే' గారు దృఢంగా ప్రకటించారు. తర్కవంతమైన ఈ యుగంలో పూర్వపు ఆదర్శముల ఆధారంగా ఉన్న ఈశ్వరుడు మరణించాడు. ఇప్పుడు అతనిని ఎంత లోతుగా సమాధిచేశారంటే భవిష్యత్తులో ఎప్పుడైనా అతడు జీవిస్తాడు అని ఎదురుచూడటానికి కూడా వీలులేదు. ధర్మమునకు సంబంధించి అనేకమంది ప్రత్యక్షవాదుల అభిప్రాయము ప్రకారము అది వెనుకబడినవారు కష్టములను సహించుటకు, విపన్నతలకు విరుద్ధంగా నోరు తెరవకుండా

వుండేటందుకు ఒక మత్తుమందు వలె పనిచేస్తుంది, దీనితోపాటే చాతుర్యము, సమర్థత ఆధారముగా అన్యాయమైన పనులు చేసే అనాచారులను నిర్భయులుగా తయారుచేస్తుంది. పరలోకం అనే ప్రశ్న ముందుకొస్తే దానినుండి బయటపడటం చాలా తేలిక. ఏదో ఒక దేవీదేవతల పూజ మితవ్యయంతో చేసి, పత్రం సమర్పించి ధార్మికకర్మకాండ ఆడంబరంగా చేసేస్తే పాపకర్మాల దండననుండి సహజంగా విడుదల లభిస్తుంది. ఎప్పుడైతే ఇంత చౌకగా పైన చెప్పబడిన పాపాలప్రతిక్రియలనుండి బయటపడతామో అప్పుడు దారి స్పష్టంగానే కనిపిస్తుంది. మనస్సుకు నచ్చినవిధంగా ఆనందాన్ని అనుభవిస్తూ వుండవచ్చు. దానితో ఏదైనా కఠోర ప్రతిఫలము శంకించవలసివస్తే పారాయణలు, పూజలు అనే చౌకబారు పనులతో ఆ శంకనుకూడా పోగొట్టుకోవచ్చు.

కాలప్రవాహము వైజ్ఞానిక ప్రగతితోపాటు ప్రత్యక్షవాదాన్ని సమర్థిస్తున్నది. ధర్మముపట్ల, ఆధ్యాత్మిక చర్చలపట్ల, ప్రసంగాలపట్ల గౌరవాన్ని చూపించేవారుకూడా తమ జీవితాలను నాస్తికులు, అధర్మపరుల వలెనే గడుపుతున్నారు. ఎలాగైతే ధర్మోపదేశకులు మొదలుకొని ధర్మధ్వజులవరకు నిజ జీవితాలను లోతుగా పరిశీలించినట్లయితే తెలిసినదేమిటంటే వారిలో అధికశాతము అధార్మిక పరిధిలోకొచ్చే స్వార్థపరతను ఆచరిస్తున్నారు. ఆడంబరము, మూర్ఖత్వము మరియు కపటము ఒకవిధంగా ప్రచ్ఛన్ననాస్తికతయే. లేకపోతే ఎవరైతే ఆస్తికతయొక్క ధార్మికతయొక్క గొప్పదనమును గురించి చెపుతారో వారు స్వయంగా లోపల, వెలుపల ఒకేవిధంగా వుండివుండాలికదా! వారి



స్థితి ఆడంబరంతో నిండినవిధంగా కనబడితే ప్రత్యక్షవాదుల నాస్తికతనేకాదు, ప్రచ్ఛన్న ధర్మాడంబరాన్నికూడా అవలంబించారనే చెప్పాలి. ప్రజల కళ్ళల్లో దుమ్ముకొట్టడానికి వారి వలన అనుచిత లాభాలు పొందటానికి ధర్మాన్ని ఒక వంకగా చేసుకున్నారు. ఈశ్వరుని కూడా వారు సర్వవ్యాపియైన న్యాయకారి అని అంగీకరించరు. ఒకవేళ అంగీకరిస్తే ధార్మికతపట్ల వకాల్తా పుచ్చుకొన్నవారిలో ఎవరూకూడా పరోక్షంగానైనా అవాంఛనీయతలను దరిరానియ్యరు. విలువలు లేని ధార్మికులు మరియు నిర్మోహమాటంగా తిరస్కరించే నాస్తికులు దాదాపు ఒకే కోవలోకి చేరుతారు.

ఈ స్థితి భయానకమైనది. వస్తువుల ఏ లోటును విజ్ఞానము పూర్తిచేసిందో ఒకవేళ అది హస్తగతం కాకపోయుంటే వెనుకటి తరాలవారి వలె సాదాజీవితాన్ని జీవిస్తూ ఆనందంతో, సంతోషంతో ఉండేవారము. ఋషులు, తపస్వులు, మహామానవులు, లోకసేవకులలో ఎక్కువమంది కష్టాలతో, లేమితో భౌతికజీవితాన్ని గడిపారు. అయినప్పటికీ వారియొక్క భౌతిక లేక ఆధ్యాత్మికస్థితిలో బాధలు, కష్టాలు లేవు. నిజమేమిటంటే వారు నేడున్న సుఖసమృద్ధులతో కూడిన ప్రజలకంటే అధిక సుఖశాంతులతో కూడిన ప్రగతిశీల జీవనాన్ని జీవించేవారు. మరియు నవ్వుతూ నవ్విస్తూ సత్యయుగము వంటి వాతావరణమును ఏర్పరచుకొని గడిపేవారు. దానిని మరల పొందుటకొరకే మనమందరమూ తపనపడుతున్నాము.

భౌతికవిజ్ఞానము సౌకర్యసాధనాలను సమర్థులకు

లాభాన్ని అందివ్వటానికి అనేక ఆధారాలు వుత్పన్నము చేసి అందించింది. దీనిలో కొంచెము కూడా సందేహం లేదు. బాహ్యమైన ఈ చమక్కుల మెఱుపుల స్థితిని చూచి విజ్ఞానము నేటి సమయాన్ని చాలావరకు సుసంపన్నము చేసింది అని చెప్పవచ్చు. కానీ రెండవవైపు కాస్త దృష్టిమళ్ళిస్తే పరదా తిరగబడిపోతుంది. దృశ్యాలు వ్యతిరేకంగా కనిపిస్తాయి. సంపన్నులు, సమర్థులు, చతురులైనవారి సంఖ్య చాలా తక్కువ. అతి కష్టంగా 10 వేలమందిలో పదిమంది వుంటారు. విజ్ఞానంద్వారా తయారైన సౌకర్య సామగ్రులు అధిక భాగము ఈ 10 మంది చేతులలోనే పరిమితమైవుండిపోయింది. వారు ప్రోగుచేసుకున్నది ఎక్కడో ఆకాశంనుండి వూడిపడలేదు. దుర్బలులుగా కనిపించే అమాయకులైన భావుకులు, వెనుకబడివున్న వారుగా భావించి వారి అధికారాలను అపహరించిన ఆ సంపద కొద్దిమంది చేతులలో ఏకత్రితమైయున్నది. అదే విజ్ఞానం యొక్క కానుక, యుగప్రభావము, ప్రగతి యుగము అనే పేర్లతో కీర్తి-శ్రేయస్సు పొందుతోంది. ఈవిధంగా ఒక పక్షం ఎదుగుట ఎక్కువమంది పీల్చిపిప్పిచేయబడుట చూస్తూ వివేకవంతులు, కనిపించే ప్రగతి వాస్తవానికి ఎంత ప్రగతి సాధించినది అనే అసమంజసస్థితిలో మునిగిపోతున్నారు. దీని వెనుక అధికభాగము పీడిత, శోషిత, అభావగ్రస్థలుగా వున్నవారిచుట్టూ ఏదో కుచక్రము పనిచేయటంలేదుగదా?



## 3. నీతిలేని భౌతికవాదముతో ఉద్భవించిన దుర్గతి

ఒక పెద్ద భవంతి నిర్మించాలటే లోతైన పునాదులు తీయాలి. మట్టి, రాళ్ళు, సున్నము మొదలగునవి భూమిని త్రవ్వే తీయాలి. ఒకచోట కొండ ఏర్పడితే ప్రక్కనే లోయ ఏర్పడుతుంది. ప్రపంచములో ఉన్న దరిద్రులను, అశిక్షితులను, వెనుకబడినవారిని, బాధపడుతున్నవారి పెద్ద సంఖ్యను చూస్తూ ఉంటే ఉత్పాదితమైన సంపత అందరికీ సమానంగా పంచబడి ఉంటే అందరూ ఒక సమానస్థాయి జీవితము జీవించేవారు కదా అనిపిస్తుంది. ఈ లోటు కృత్రిమమైనది. దానికి ఒకే ఒక కారణము ఏమిటంటే కొంతమంది ఎక్కువ కూడబెట్టుకోవచ్చు అనే విజ్ఞానము మరియు ప్రత్యక్షవాదము ద్వారా ఏర్పడ్డ మాన్యతకు అనురూపముగా నీతి, ధర్మము, కర్తవ్యము, సదాశయత, శాలీనత❀, సమత, పరమార్థ పరాయణతలాంటి క్రిందటి తరము వాళ్ళు ఆస్తికతవము మరియు ధార్మికతకు ఆకశ్యకమనే ఆధారాలను ఒప్పుకొనుటలేదు. ప్రత్యక్షవాదము వాటిని ఒప్పుకోనక్కరలేదు అని నిర్ధారించినప్పుడు సమర్థులను ఏ ఆధారముగా మర్యాదకు కట్టుబడి ఉండాలని ఎలా అనగలము, ఏ తర్కము ఆధారముగా శాలీనత మరియు సమత యొక్క నీతిని పాటించమని నిర్బంధించగలము. పశువులను నీతివంతులుగా, పరోపకార పరాయణులుగా చేయలేనప్పుడు కోతికి వారుసుడైన మనిషికి అతను ఉపార్జన అయితే చేయవచ్చు కానీ దానిని

---

❀ శాలీనత : సభ్యత, సంస్కారాలతో కూడిన ప్రవర్తన

స్వంతానికి ఉపయోగించుకోకూడదని ఎలా వివరించగలము. న్యాయము, ఔచిత్యము, సద్భావనలు మరియు అన్నిటినీ పంచుకుని జీవించే నీతి-రీతిని, పరంపరలను పాటించమని ఎలా చెప్పగలము. ఈ ఆధ్యాత్మవాది ప్రచలనలు జీవించి ఉంటే నేడు భౌతికవాద ప్రగతి ఆధారముగా పెరుగుతున్న సాధనాల లభము అందరికీ లభించి ఉండేది. అందరూ సుఖముగా, సమున్నతముగా ఉండి ఉండేవారు. ఎవరూ అనీతిపూర్ణ ఆచరణ చేసి ఉండేవారు కాదు. దానిని భరించటానికి ఎవరూ వివశులై ఉండేవారు కారు.

విజ్ఞానము ఒకవైపు ఒకదాన్నిమించిన ఇంకొక అద్భుత చమత్కారములను ఉత్పన్నము చేస్తే రెండవవైపు చాలా వాటిని లాగేసుకుంది. కొద్దిమంది సమర్థులు స్వర్గసుఖాలు అనుభవిస్తూ ఉంటే మిగతా వారందరూ నరకయాతన పడుతున్నారు. విజ్ఞానముతో పాటు సద్‌జ్ఞానము కూడా కలిసి ఉంటే, భౌతిక, ఆత్మిక సిద్ధాంతాల మీద ఆధారపడిన ప్రగతి మనముందు ఉండేది. దాని లాభము ప్రతి ఒక్కరికీ సమానముగా లభించి ఉండేది. కానీ ఏమి చేయగలము? భౌతిక విజ్ఞానము ఒకవైపు శక్తి మరియు సౌకర్యములు ఇస్తూ తన ప్రత్యక్షవాద మాన్యతలవల్ల నీతి, ధర్మ, సంయమ, స్నేహ, కర్తవ్యము మొదలగు వాటిని పక్కకు నెట్టివేస్తుంది. ఇటువంటప్పుడు నియంత్రణలేని సమర్థుడు దైత్యుడు-మానవుడుగా అవ్వడం స్వాభావికమే. ప్రగతి ఏ సాధనాల బాహుళ్యమును సమర్థులను ఉదారవంతులై ఉచ్చస్థాయికి వెళ్ళమని ఏర్పరచిందో, సమర్థుల దైత్యులగా మారే వర్చస్వము



బలహీనులను శోషణ చేసే స్థితికి తీసుకువచ్చింది. ప్రగతి అని చెప్పుకోబడుతున్న ఈ స్థితి నీతి మటుమాయమయ్యే స్థితి తీసుకువచ్చింది.

ఉదాహరణకు ప్రగతిపేరు మీద చేతికందిన మిరుమిటు ్లగొలుపే ఉపలబ్దుల వస్తుస్థితిని కూడా కళ్ళారా చూడగలగాలి. ఔద్యోగీకరణ అనే పేరుమీద ఏర్పడిన కార్ఖానాలు ప్రపంచము నంతటినీ వాయు ప్రదూషణ మరియు జలప్రదూషణతో నింపివేశాయి. అణుశక్తి పెరుగుదల వాతావరణాన్ని వికిరణములతో ఎలా నింపివేసింది అంటే మూడవయుద్ధము జరుగకపోయినా భావితరాలవారు అంగవైకల్య స్థితిలోనే జన్మించవలసి వుంటుంది. ఊర్జయొక్క అత్యధిక ఉపయోగము ప్రపంచముయొక్క తాపమానాన్ని ఎంత పెంచిందంటే హిమప్రదేశం కరగడం వలన సముద్రంలో తూఫాను రావడం, ఓజోన్ అనే పేరుతో చెప్పబడే పృథ్వియొక్క కవచము చిరిగి పోడంవలన బ్రహ్మాండీయ కిరణములు భూమియొక్క సమృద్ధిని కాల్చివేస్తున్నాయి. రసాయనిక ఎరువులు, కీటనాశక మందులు కలసి భూమియొక్క సారమును విషంగా మార్చివేస్తున్నాయి. ఖనిజాలను వెలికితీయడం ఎంత వేగంగా సాగుతున్నదంటే దానిని చూస్తుంటే కొన్ని దశాబ్దాలలోనే ధాతువులు, ఖనిజాలు, చమురు సమాప్తమైపోతాయి అని అనిపిస్తున్నది. పెరుగుతున్న కోలాహలాన్ని చూస్తే వ్యక్తి మరింత పిచ్చివాడవుతాడేమో అని అనిపిస్తున్నది. చదువు యొక్క ఉద్దేశ్యము కేవలము కడుపునింపుకొనుటవరకే వున్నది. దానికి వినమ్రత యొక్క తత్త్వదర్శనముతో ఎలాంటి

సంబంధము లేదు. ఆహారంలో రుచులమీద ఏర్పడుతున్న వ్యామోహంవలన రోగగ్రస్థులౌతున్నారు. కామోద్దీపనము ఎంత వేగంగా పెరుగుతున్నదంటే దాని ఫలితంగా మానవునిలో జీవనశక్తి భాండాగారం మిగలదు, బుద్ధిలో ప్రఖరత, శీలం, సదాచారముల గుర్తులుకూడా మిగలవు. పశుపక్ష్యాదులను, చెట్లను ఏ స్థాయిలో నరికివేస్తున్నాడంటే దానిని చూస్తే త్వరతో ప్రకృతి ఎడారిగా మారుతుందనిపిస్తుంది. నీరసత, నిష్ఠురత, క్రూరత్వము, నికృష్టతలే పారస్పరిక వ్యవహారములలో కనిపిసున్నాయి. మనిషి సామూహిక ఆత్మహత్యల దిశలో వేగంగా ముందుకుసాగుతున్నాడని మూర్ధన్యులైనవారు తేల్చిచెప్పింది తప్పుకాదు. మత్తుపదార్థములయ సేవన వంటి దుష్ప్రవృత్తుల పెరుగుదల చూస్తుంటే పైనచెప్పినది అసంభవమని అనిపించదు. స్నేహ-సౌజన్యము మరియు సహయోగముల యొక్క అభావముతో మనుష్యులు పిచ్చికుక్కలవలె ఆక్రమణ చేసుకోవడం తప్ప మరింకేమీ చెయ్యలేడేమో!

మానవజాతి ఈనాడు ఏ దిశలో నడుస్తోందంటే దానివలన అతని గొప్పదనమే కాకుండా ఉనికి కూడా సమాప్తమైపోతూ కనిపిస్తుంది. కూడబెట్టుకున్న మందుగుండు సామగ్రి కుప్పలో ఒకవేళ ఎవడైనా పిచ్చివాడు ఒక అగ్నిపుల్ల గీచి విసిరివేస్తే స్వర్గంతో సమానమైన ఈ భూలోకం ధూళిగా మారి ఆకాశంలోకి ఎగిరిపోతుంది. విజ్ఞానం యొక్క పెరుగుదల, జ్ఞానంయొక్క తరుగుదల ఇటువంటి విషమపరిస్థితులను ఉత్పన్నము చేయడంలో చాలా ఆలశ్యం కానివ్వదు.



## 4. భౌతికవాదము యొక్క విపరీతధోరణులు

విషానికి అమృతమంత గౌరవము లభిస్తే దానిని పొందటానికి అందరూ ఆశపడతారు. అప్పుడు మార్పు అతి కష్టమౌతుంది. హానిని లాభ మనుకుంటే లాభం యొక్క లోతును తెలుసుకోవడంలో కష్టము కలుగుతుంది. దానిని హాని అనుకుంటే వ్యతిరేకభావాన్ని సరిచేసుకోవడం చాలా కష్టము. ప్రాచీనకాలంలో కొంతలోకొంత ప్రామాణికతలు సరిగావుండేవి. వేసే అడుగు సరిగ్గా రాజమార్గంలో పడేది. అయితే ఇప్పుడు స్థితి ఇంకోవిధంగా మారింది. దారితప్పినవాడు తన మార్గమే సరైన మార్గము అనుకుంటాడు. అందరినీ తనతో పాటుగా తీసుకు వెళ్ళాలనుకుంటాడు. తాత్కాలిక లాభమే సర్వమూ అయిపోయినది. రేపు లేదా ఎల్లుండిలలో దాని పరిణామము ఏమౌతుంది అని ఆలోచించడానికి కూడా ఎవ్వరికీ తీరికలేదు. చెడ్డపనులు చేయటానికి కూడా కాలము, శ్రమ, సాహసము, పురుషార్థము వినియోగించవలసి వస్తుంది. సాహసం లేకుండా దొంగతనం, బందిపోటుతనంకూడా చేయటం కుదరదు. అనాచారము, వ్యభిచారము చేయటానికి సిద్ధమైనవారికి కూడా ప్రమాదము ఎదురునిలుస్తుంది. అనాచారంలో ఉన్న మనిషికూడా తక్కువ ప్రమాదంలో ఏమీ లేడు. అయినప్పటికీ మంచితనమును, నిజాయితీనీ అవలంబించినవారు నష్టాలపాలౌతున్నారు అనే

మాన్యత ఎందుకు వచ్చిందో తెలియదు. లాభము అనాచారులకుమాత్రమే వున్నది. ఈ మాన్యతగలవారి చుట్టుప్రక్కలున్నవారు చెడుపనులు చేసి చేజేతులా లాభం పొందుతున్నారు. అనుచితంగా సంపాదించిన లాభము ఏవిధంగా దుర్వ్యసనములలో వెచ్చిసస్తూ, అవమానాల బరువును మోసుకుంటూ చివరకు ఎటువంటి దుష్పరిణామములు కలుగజేసి తాము మాత్రమేకాక వెంటవున్న సముదాయము మొత్తము పతనము, పరాభవముల గోతిలో పడతాయి అనే ఈ విషయము కూడా వారు ఆలోచించరు. మృగతృష్ణలో తిరిగేవారు, కస్తూరిని వెదుకుతూ పరిగెట్టే లేడి వలె అలసట, నిరాశలతో అర్ధాంతరంగా చనిపోతారు. అవాంఛనీయతను అవలంభించి సంపాదించిన సఫలత తక్షణమే లేదా కొంతసేపట్లోనే కొంత ముందుకు సాగి ఎటువంటి ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయంటే వాటిని దాటడం చాలా కష్టమౌతుంది. కానీ ఎవరి మందదృష్టి కొద్ది అంగుళములు మాత్రమే చూడటానికి సహకరిస్తుందో అలాంటి వారి గురించి ఏమి చెప్పాలి? ఏమి చేయాలి? ముందు ఎన్నెన్ని గుంటలు, కందకాలున్నాయో, వాటిలో పడితే సహాయము చేయటానికి ఎవరూ ముందుకురారు. భయంకరమైన అంతం ఎదురుగానున్నది. ఈరోజులలో ఇటువంటి విచిత్రమైన పిడుగుసడినది. విజ్ఞానమాధారంగా లభించిన నీతికి విరుద్ధమైన సఫలతలు కొంత ఇటువంటి వ్యామోహాన్ని ఉత్పన్నము



చేస్తున్నాయి. ప్రజలు చెడుమార్గమున నడుస్తూ దుర్గతి పాలవడం చూడబడుతున్నది. ఇదే ప్రచలన❁ కొనసాగితే ఆ దుష్పరిణామము వ్యక్తి మరియు సమాజం ఎదుట ఏ స్థాయి విభీషికలను తయారుచేసి ముందుకొస్తుందంటే తరువాత ఉద్ధరించబడటం సంభవం కానేకాదు. ఇటువంటి ప్రగతి అవగతికంటేకూడా ఎక్కువ ఎక్కువ ఖరీదైనది అవుతుంది.

ఈరోజులలో ప్రతీక్షేత్రంలో ప్రవేశించిన సమస్యలు, అవాంఛనీయతలు, విడంబనలకు దోషం ఎవరికి ఆపాదించాలి? మరియు దాని సమాధానం ఎక్కడ వెదకాలి? ఈ సందర్భంలో ఒకే ఒక్క మాట చెప్పవలసివుంటుంది. ప్రత్యక్షవాదముయొక్క పృష్ఠభూమి మీద జన్మించిన భౌతికవాదం దాదాపు అన్ని నైతిక మూల్యాలను తిరస్కరించినది. ప్రత్యక్షవాదం ప్రామాణికతను స్వీకరించే జనసముదాయం ప్రతీ ప్రసంగంలో ప్రత్యక్ష మరియు తాత్కాలిక లాభమే అంతా అనుకుంటున్నది.ఈ గీటుఱాయిమీద నీతి, సదాచారము, ఉదారత, సంయమము వంటి ఉన్నత ఆదర్శములకు చోటులేకుండాపోయింది. ఈ ప్రత్యక్షవాదం మానవుని స్వేచ్ఛాచారిగా మారటానికి ప్రోత్సహించినది. ఏవైతే మానవీయ గరిమకు అనురూపమగు మర్యాదలను పాలించుట మరియు వదలవలసినవాటిని వదలుటకు ఒత్తిడి తెచ్చే ప్రాచీన పరంపరలను ఛిన్నాభిన్నం చేసి వదిలింది.

---

❁ ప్రచలన : అందరూ ఆచరించే విధానం
విడంబన : అనుసరించుట, విస్తరించుట, కూడనిది చేయుట. ఉదాహరణకు రక్షకుడు భక్షకుడగుట.

## 5. అసమంజస స్థితి - దాని సమాధానం

సదుపాయములు చాలా అందంగా వుంటాయి. అవి ప్రతీ సమయములోనూ అవసరమౌతాయి. కానీ ఈ తథ్యమును కూడా ముఖ్యంగా గుర్తుంచుకోవాలి. అది ఏమనగా పరస్పర శ్రద్ధ, సద్భావనలు, సహకారం, నీతినియమాలు అలవర్చుకోకుండా పరస్పర సద్భావనలు మరియు స్నేహసంవేదనలు ఉద్భవించవు మరియు ఇవి లేకుండా మనుషి తన హితమునుగానీ, ఇతరుల హితమును ఆలోచించుట, ఆచరించుట సంభవము కాదు. న్యాయానికి మొదటిస్థానం ఇస్తాడు. అనీతి ఆధారంగా వచ్చిన సౌకర్యాలను స్వీకరించడు. తిరస్కరిస్తాడు. సార్వజనీన సుఖశాంతులకు ఇంతకంటే తక్కువతో పని జరగదు. ఇంతకంటే ఎక్కువ అవసరంలేదు.

ఈ ప్రపంచము, విశ్వబ్రహ్మాండము జడ మరియు చేతన రెండింటి యొక్క సమ్మిశ్రణముతో తయారైనది. ఇక్కడ ప్రకృతి మరియు ప్రాణములకు సామరస్యము వున్నది. చేతనను పరిష్కృతము చేసుకున్నతర్వాత ఏవైతే ఉపలబ్ధులు హస్తగతమౌతాయో, వాటిని ఋషియుగములో, సత్యయుగములో దీర్ఘకాలము వరకు తెలుసుకొని పరీక్షించబడినవి. ఈ దేశము యొక్క గౌరవము-గరిమల ఇతిహాసము ఆ వర్చస్సుతోనే ప్రఖ్యాతి చెందినది. ప్రస్తుతము ప్రధానంగా 20 వ శతాబ్దములో భౌతికశక్తికే ప్రాముఖ్యత లభించినది. ఈ అవధిలో రెండు ప్రపంచయుద్ధాలు



మరియు వందకంటే ఎక్కువ క్షేత్రీయ యుద్ధాలు జరిగినాయి. భౌతికమైన కోరికల మూలముగా అపారమైన ధన జన నష్టము జరిగినది. చింతన, చరిత్ర మరియు వ్యవహారములన్నీ గజిబిజి అవుతున్నాయి. ప్రగతియుగము యొక్క తర్వాతి చరణములు ఎంత భయావహముగా వుంటాయో తలచుకుంటేనే గుండె భయముతో వణుకుతుంది.

ఇందుకు క్రొత్త విధానములో ఆలోచించక తప్పడం లేదు. అదేమిటంటే భౌతికమాన్యతల ఆధారంగా ఈ ప్రపంచమును ఇలానే నడిపించాలా లేక దేని ఆధారంతో మనిషిలో దేవత్వము, పృథ్విపై స్వర్గీయ వాతావరణము నిర్మించబడుతుందో ఆ ప్రాచీన సిద్ధాంతములను మళ్ళీ తిరిగి ప్రతిష్ఠించాలా.

ఈ అసమంజసస్థితిలో ఒక క్రొత్త కష్టము ముందు కొచ్చింది. పురాతన కాల సాక్ష్యముగా దృష్టిలో వుంచుకుని కనుక జీవితమును, లోకవ్యవహారములను ఆధ్యాత్మిక తత్త్వ జ్ఞానముపై నిర్మించే విషయము గురించి ఆలోచిస్తే గనుక ఇక్కడ ఒక పెద్ద విడంబన❁ ఎదురౌతుంది. వ్యాపించియున్న ఆధ్యాత్మిక సిద్ధాంతములలో మరియు ప్రచారములలో కూడా అవాంఛనీయతలు ఎంత అధికంగా దూరిపోయాయంటే వీటిని గీటురాయిపై పరీక్షిస్తే అప్రామాణికమని తెలిసిపోతోంది. లక్షలాదిమంది సాధువులు, సన్యాసులు, లక్షలాదిమంది

---

❁ విడంబన : అనుసరించుట, విస్తరించుట, కూడనిది చేయుట. ఉదాహరణకు రక్షకుడు భక్షకుడగుట.

భజనపరులు, లక్షలాదిమంది కర్మకాండపరులు, పూజా పరాయణులు ఏ స్థితిలో ఉన్నారంటే వారి స్థాయిని వెనుకకూ, ముందుకూ త్రిప్పి పరీక్షిస్తే ఈ క్షేత్రంలో విడంబనలు తప్ప ఏమీ మిగలలేదు. ఇదివరకు కొద్దిమంది సన్యాసులు భారతదేశాన్నే కాక సమస్త విశ్వాన్నే సమున్నతంగా, సుసంస్కృతంగా వుంచుటలో సమర్థులైనారు. ఈనాడు వారి సంఖ్య లక్షల రెట్లు పెరిగింది. ఇంత జరిగినప్పటికీ విశ్వకళ్యాణము, భారతదేశపు గొప్పదనాన్ని నిలబెట్టే మాట అటుంచి స్వయంగా తమ వ్యక్తిత్వాలనే ఎంత పాడు చేసుకున్నారంటే ఈ ప్రయోజనంలోకూడా కొంత ఉత్కృష్టత, విశిష్టత మిగిలివుండిపోయిందనే నమ్మకం కూడా కష్టంగా వున్నది.

కొద్దిరోజులకు ముందు గాంధీ, బుద్ధుడు వంటి ప్రతిభలు ప్రకటీకృతమై తమ వ్యక్తిత్వంతో, తమ పనులతో ప్రపంచమంతటా విశ్వాసము, ఉత్సాహము మరియు ఉల్లాసముల నూతన తరంగాలను వ్యాప్తిచేయడంలో సమర్థులైరి. కానీ ఇప్పుడు అటువంటివారి సంఖ్య ఆశ్చర్యజనకంగా పెరిగినప్పటికీ కూడా వాతావరణం పరిష్కృతం కాకపోగా తమను తాము ప్రామాణికంగా ప్రతిభావంతులుగా చేసుకోవడంకూడా కనిపించడంలేదు. ఈ నిరీక్షణ, పరీక్షణలు భౌతికవాదము మీద ఉన్న చెడు లక్షణాలు (లాంఛనాలు) కంటే ఎక్కువ ప్రస్తుతపు ఆధ్యాత్మికవాదం మీదనే ఉన్నాయి. రెండు క్షేత్రాలలో తమతమ పద్ధతులలో చెడు ఆధిపత్యం ఏర్పరచుకొన్నది. ధర్మం పేరుమీద ఎంత



సిగ్గుపడవలసిన విషయాలు జరుగుతున్నాయంటే వాటిని చూస్తూ వాటిని ఆచరణయోగ్యంగా మనస్సు అంగీకరించడంలేదు.

రెండు దార్లు పనికిరావు అనుకొన్నప్పుడు ఇవికాక మూడవ వికల్పము❀ ఏదైనా వున్నదా? ఆస్తికతకు, నాస్తికతకు; శ్రేష్ఠమైనదానికి, నికృష్ఠమైనదానికి మధ్య ఏదైనా మధ్యేమార్గం వున్నదా? అంటే అది కూడా లేదు. ఏ ఆలోచనా తట్టడం లేదు. అప్పుడు జీవించుట మరియు మరణించుట రెండూ అనుపయుక్తము అయితే దేనిని ఎన్నుకోవాలి?

ఈ అసమంజసముల మధ్య ఒక సమాధానం కనబడుతోంది. భౌతికవిజ్ఞానాన్ని ఆధ్యాత్మ తత్త్వజ్ఞానంతో కలిపివేయాలి. మరియు ఆధ్యాత్మవాదంయొక్క స్వరూపం ఏవిధంగా ఉండాలంటే దీనిని ప్రత్యక్షవాదం యొక్క గీటురాయి మీదకూడా సరియైనది అని అనిపించగలగాలి.

భౌతికవాద విజయాల ఆకర్షణ ఎంత గొప్పగా వుందంటే అది 99% క్షేత్రాన్ని తన పరిధిలోకి లాగేసుకున్నది. దాని మంచి చెడ్డలు కళ్ళెదురుగా కనిపిస్తున్నాయి. ఆధ్యాత్మికత మాత్రం రహస్యంగానే వుండిపోయింది. దానిని కాదు అని అనడం కుదరదు. ఎందుకంటే శాస్త్రకారులు, ఆప్తజనులు, ఋషికల్పవ్యక్తుల ఆధారంగా ఏ ఉత్కృష్టవాదం నిష్కర్షగా తేలిందో

❀ వికల్పము : బదులుగా (ఆల్‌టర్‌నేటివ్)

దానిని కాదు అనడానికి కారణం లభించుటలేదు. దాని ప్రామాణికత అసందిగ్ధము. యోగి అరవిందులు, మహర్షి రమణులు, రామదాసు, శ్రీరామకృష్ణ పరమహంస వంటి ప్రతిభావంతులు ఆ పక్షమును తమ వరిష్ఠత బలంతో సిద్ధింపజేసుకున్నారు.

రహస్యమేమిటి? ఈ పరిశోధనా విషయము ముందు కొచ్చినప్పుడు భూతకాలంయొక్క సాక్ష్యము వర్తమానపు దూరదృష్టి వివేచన చెబుతున్నది ఏమనగా జనకళ్యాణము ఆధ్యాత్మికత మీదనే ఆధారపడి యున్నది. దోషం ఏమిటంటే ఆధ్యాత్మిక తత్త్వజ్ఞానము మరియు ప్రయోగ పరీక్షలలో ఎక్కడో, ఏదో అనుపయుక్తమైనది అడ్డుతగిలింది. దాని కారణంగా సూర్యోదయం అయినాకూడా పూర్ణగ్రహణంవంటి పరిస్థితి కారణంగా పగలైనా కూడా చీకటి వ్యాపించి వున్నది. అనుపయుక్తమైన ప్రయోగాలవల్ల విశిష్ఠతకూడా నికృష్టంగా మారిపోతుంది. ఆవిధంగానే ఆదర్శాల క్రమశిక్షణను స్వీకరించని కారణంగా భౌతికవిజ్ఞానంయొక్క ఉపయోగం మరియు యదార్థత వినాశకారి పరిణామాన్ని ఉత్పన్నము చేస్తున్నది. ఆధ్యాత్మికత కూడా అటువంటి విధానాన్ని అవలంబించినందున అసలుది ఉండవలసినచోట నకిలీది వచ్చి కూర్చోవడం జరిగి ప్రామాణికత, ఉపయోగిత ప్రమాదములో పడ్డాయి.



# 6. లేఖకుని స్వంత అనుభవములు

సత్యము మరియు తథ్యములను ఎలా తెలుసుకోవాలి? ఎలా పరీక్షించుకోవాలి? దీని కొరకు భౌతిక క్షేత్రాన్ని ఆదర్శాలతో పాటు కలపడం వలన ఎలాంటి పరిణామాలు వస్తాయి? దీనిని పరిశోధన చేసే బాధ్యత ఇతరులకు వదిలివేసి ఈ పంక్తులను వ్రాసిన రచయిత తమ అభిరుచి, జ్ఞానము ప్రవృత్తికి అనురూపముగా తమ కొద్ది పాటి సమయము, సాధనలను ఈ విశేష ప్రయోజనం కొరకు వెచ్చించాలి అనుకున్నారు. శరీరం కంటే ప్రాణం శ్రేష్ఠమైనది అయినప్పుడు భౌతిక సంపదలతో పోలిస్తే ప్రాణ చేతనకు వరిష్ఠత, గౌరవం ఎందుకు ప్రాప్తించకూడదు? రాబోయే రోజులలో సత్యయుగం తిరిగి రావడం కొరకు నూతన విధానంతో నూతన ప్రయత్నం ఎందుకు చేయకూడదు? పరిశోధన కొఱకు ప్రయోగశాల కావాలి. సాధనములు మరియు ఉపకరణములు కూడా కావాలి. ఇవన్నీ తన శరీరంలోనే లభించే విధంగా చూడాలి. అప్పుడు పరిష్కృతుడైన ఆధ్మాత్మిక వ్యక్తి ప్రపంచానికి ఉపయోగపడతాడా అనేది తెలుసుకోవాలి.

భౌతిక, విజ్ఞాన శాస్త్రజ్ఞులు అనేకమంది తమ అభీష్ట పరిశోధనల కొఱకు పూర్తి జీవితాన్ని వెచ్చించి లక్ష్యం వరకు చేరటానికి తొందరపడలేదు. అలాంటిది పరిష్కృత ఆధ్యాత్మ

స్వరూపమును పరిశోధించటానికి, పరిణామములు విశ్లేషించడానికి ఒక వ్యక్తి తన ఒక్క జీవితాన్ని పూర్తిగా లగ్నం చేస్తే అదెందుకు లాభదాయక మైన బేరము కాదు!

ఈ పంక్తులను వ్రాసిన రచయిత తమ జీవితము యొక్క 80 సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్నాడు. అతను పురాతన ఆధ్యాత్మికతను అన్వేషించి వెలికితీయుటకొరకు తన చింతన, శ్రమ, సమయము మరియు పురుషార్థములను ఒకే కేంద్రము మీద కేంద్రీకరించారు. అదేమిటంటే పురాతన కాలముయొక్క సత్యయుగపు ఆధ్యాత్మికత సత్యమైతే, ఋషులయొక్క ఉపలబ్ధులు సత్యమైనట్లయితే ఆనాటి దాని వాస్తవిక స్వరూపము ఎలా వుండివుంటుంది? మరియు వాని ప్రయోగముతో రిద్ధి-సిద్ధులవంటి పరిణామాలను హస్తగతము చేసుకోవడము ఎలా సంభవమైవుండివుంటుంది? ఒక అంచనా ఏమిటంటే ఏదో దోషము బలవంతంగా ప్రవేశించడము వలన శాశ్వత సత్యములను దారి తప్పించే అనర్థములు ఈ మార్గములో అడ్డుతగిలి వుంటాయి అని.

అధ్యయనము, అనుభవము, ప్రయోగము మరియు విశేషజ్ఞులను అడిగితే తెలిసిన దేమంటే ఆత్మయొక్క ప్రథమపక్షము - సాధకునియొక్క పరిష్కృతవ్యక్తిత్వము మరియు రెండవపక్షము - సాధనా, ఉపాసనల క్రమము. జీవనసాధనను ఆరోగ్యముగాను



మరియు కర్మకాండలతో కూడిన ఉపచారములను శృంగారస్థాయిగాను చెప్పడము జరుగుతుంది. కానీ ఈ రోజులలో దారితప్పిన త్రోవ ప్రజలను జీవనసాధనకు ఎటువంటి ఆవశ్యకతను ఇవ్వనివారిగా తయారుజేసింది. ఏ మహత్వపూర్ణమైన శ్రేష్ఠతయొక్క వాస్తవికస్థితిని యథార్థతను శాస్త్రకారులు తమ అనుభవములలో మరియు ఆప్తజనులు తమ జీవనక్రమములో సమావిష్టము చేసుకొని వాటినిగురించి పూర్తిస్థాయిలో రహస్యోద్ఘాటన చేశారో ఆ శ్రేష్ఠతలను కేవలము పూజలతో కూడిన కర్మకాండల బలముతో హస్తగతము చేసుకోవచ్చు అనుకుంటున్నారు.

సమస్త విశ్వమును, విశేషంగా మానవ సముదాయం యొక్క భాగ్యమును, భవిష్యత్తును గురించిన మంచి-చెడులు నిర్ధారించబడే ఈ ప్రసంగమును అత్యంత లోతులలోకి వెళ్ళి పరిశోధించుటకు వ్యాకులపడుతున్న ఉత్కంఠతతో ద్రవీభూతులై ఒక దివ్య మార్గదర్శకుడు ఇలా సంకేతమిచ్చారు- 'ఈ సత్యమును ప్రారంభమునుండే అర్థము చేసుకోవాలి.' ఆధ్యాత్మికతను అంకురింపజేసి పల్లవింపజేసి, పుష్పింపజేయుటకు ఈ ప్రయోజనములో ప్రవేశించేవారి వ్యక్తిత్వము ఉత్కృష్టతతో సుసంపన్నమై వుండటమనేది అతి ఆవశ్యకము. దీనితర్వాతనే ఉపాసనలతో కూడిన కర్మకాండలయొక్క కొన్ని ఉపయోగకరమైన

ప్రతిక్రియలు లభిస్తాయి. ఒకవేళ మనోభూమి, జీవనచర్య మురికితో నిండివుంటే మంత్రములు, పూజ-ఉపచారముల ప్రక్రియ దాదాపు నిరర్థకమనే అర్థము చేసుకోవాలి. ఇందులో సమయము, శ్రమ మరియు సాధనాసామాగ్రి నిరర్థకంగా పోగొట్టుకొనుటతప్ప ఏమీ వుపయోగము వుండదు. ఆధ్యాత్మికత దివ్యశక్తికి ఆధారమైన పుంజస్రోతము. విజ్ఞానము అలంకారపూరిత ప్రదర్శనలిస్తుంది, అందులో ఆకర్షణ మరియు ప్రలోభముల ద్వారా బాల-బుద్ధి కలవారికి దారితప్పించే ఆకర్షణీయమైన ఆటవస్తువులు తప్ప ఇంకేమి లేవు.

ఈ సంకేతముతో మార్గదర్శనము లభించినది. విశ్వాసము కుదిరినది. భ్రాంతులయొక్క జంఝాటమునుండి బయటపడటానికి అత్యవసరముగా తమ శరీర మనే ప్రయోగశాలలో తథ్యములను పరిశీలించి, పరీక్షించి ఎందుకు చూడకూడదు? ఇందులో హాని ఏమున్నది? ప్రయోగము ఒకవేళ తీక్షణమైనదైతే దానివలన శ్రద్ధ, విశ్వాసములు అభివృద్ధి చెందుతాయి, ఒకవేళ మిధ్య అని తేలితే దానివలన హాని కొంతేవుంటుంది, అదేమిటంటే ప్రస్తుతము అసంఖ్యాకులు అపరిపక్వస్థితిలో, సందేహాస్పదస్థితిలోనే వుంటున్నారు, వారి సంఖ్య ఇంకొకటి పెరుగుతుంది, ఆ తరువాత విశ్వాసము మరియు సాహసముతో తమ ఆదర్శములను నిలుపుకోవడము లేదా ఇతరులకు సాహసముతో ఏదైనా చెప్పే స్థితి



సమాప్తమైపోతుంది.

మంత్రవిజ్ఞానముకు సంబంధించి ఎంతోకొంత చదివి, విని మరియు ఎన్నోరెట్లు తెలుసుకుని దాని ఆధారంగా ప్రారంభదినములలో 'ఆదిశక్తి' అనే పేరుతో తెలుపబడిన గాయత్రీ యొక్క శ్రేష్ఠత, వరిష్ఠతలలో సందిగ్ధత లేదు అనే విశ్వాసము బలపడింది. సంచితసంస్కారములు మరియు వాతావరణము కూడా దీనికి బలాన్ని చేకూరుస్తూనేవున్నది. ఉపాసనాక్రమము కూడా సరళముగానే వున్నది మరియు ఉత్సాహవర్థకంగాకూడా వున్నది. అప్పటినుండి బండి తన పట్టాల మీద సాఫీగా సాగిపోతున్నది, ఆనాటినుండి ఈనాటివరకు దానికి విశ్రాంతి లేదు, ఏ అవరోధాలు అడ్డము రాలేదు. 80 సంవత్సరముల వయస్సు వచ్చేంతవరకు ఆ మాన్యతలు, భావన, శ్రద్ధ ముందుముందుకు సాగిపోతూనేవున్నాయి.

మానవీయగరిమకు అనురూపంగా జీవితము ఎలా గడపాలి? దానితో జోడించబడిన మర్యాదలను ఎలా నిర్వహించాలి? మరియు వదలివేయవలసినవాటినుండి ఎలా రక్షించుకోవాలి? ఇందుకు అవసరమైన బుద్ధి అంతరంగపు లోతులలో నిరంతరము ఉప్పొంగుటచేత వాటిని పాటించటమనేది స్వభావము యొక్క అంగముగా మారిపోవుటలో ఏవిధమైన ఇబ్బందీ కలుగలేదు. గుణ, కర్మ, స్వభావ, చింతన, నడవడి, వ్యవహారములలో ఏ తథ్యములు

లోతులలోకి దిగి పరిపక్వమైనవో అవి చిన్నాపెద్దా దెబ్బలకు చలించవు. గట్టి సంకల్పముతో కూడిన వ్రతశీలత అనాయాసముగానే నిర్వహించబడుతున్నది. చివరికి ఎటువంటి కళంకములు లేకుండా వాస్తవముగా పూర్తిచేయబడినది.

ఈశ్వరునిపట్ల సునిశ్చితమైన ఆత్మీయత యొక్క అనుభూతి ఉపాసన; జీవితములో శిష్టాచారముల యొక్క అవిచ్ఛిన్నత అనగా సాధన; ఇంకా కరుణ మరియు ఉదారతతో ఓతప్రోతమై అంతరాళము నుంచి నిరంతరము ప్రవాహము వలె ఉప్పొంగుతుండేది ఆరాధన. ఈ త్రివేణీయే మనిషిని నిజమైన మనిషిగా తయారుచేస్తుంది. ఆ సంగమము దగ్గరకు చేరగానే కషాయకల్మషాలు, దోషదుర్గుణములు ప్రవేశించే అవకాశమే మిగలదు. త్రిపదగా చెప్పబడే గాయత్రీ - ప్రజ్ఞ, మేధ మరియు శ్రద్ధలుగా మారి ఈ స్థాయివరకు ఆత్మలో కలిసిపోగానే ఏదైతే సురదుర్లభమో, దేవత్వ అవతరణ వంటి శబ్దాలతో దేనిని తెలుపుతున్నామో నిజంగానే అటువంటి మానవజీవితము లభించినది.

సాధారణస్థాయి వ్యక్తి నర-వానరుడిగా గాటికి కట్టబడిన గానుగెద్దు వలె పీడిస్తూ, పీడింపబడుతూవుండే జీవితమును గడుపుతూవుంటాడు. కానీ ఎప్పుడైతే లోపలనుండి ఉత్కృష్టతతో కూడిన ఉల్లాసము ఉప్పొంగుతుందో అప్పుడు అంతరాళములో, బీజరూపంలో విద్యమానమై వున్న దైవీ సామర్థ్యము జాగృతమై



సక్రియంగా తన మహత్తును ఏవిధంగా చూపిస్తాయంటే దానిని ఆధ్యాత్మికత యొక్క చమత్కారమని చెప్పవచ్చును మరియు అది భౌతికశక్తులతో పోలిస్తే అధిక సామర్థ్యము కలిగినది.

ఉపాసనాప్రకరణలో శ్రద్ధా-విశ్వాసముల శక్తి ప్రధానమైనది. అది ఏ స్థాయి తుపాకీ అంటే దీనిద్వారా ఏ ఫ్యాక్టరీలో నిర్మించిన తూటాలనైనా వుపయోగించవచ్చు. ఆ దృష్టితో చేస్తే గాయత్రీ మంత్రమే కాదు సాధకుని శ్రద్ధ, విశ్వాసానికి అనురూపంగా ఇతర ఏ మంత్రములనైనా, ఉపాసనా విధానములైనాకూడా తమ సామర్థ్యములను అలానే పరిచయము చేస్తాయి. శ్రద్ధావిశ్వాసాలు లేనప్పుడు నిర్లక్ష్యముతో, అస్తవ్యస్థ మనస్సుతో ఏ ఉపాసనాక్రమమును చేసినా అపజయాలే మిగులుతాయి.

పరిశోధనా నిమిత్తము ప్రయోగశాలలో దానికి కావల్సిన యంత్రాలు, ఉపకరణాలు అవసరమౌతాయి. ఈ సందర్భంలో ఒక మంచి విషయము ఏమిటంటే అత్యంత శక్తివంతమైన ప్రయోగాల పరీక్షలకు భౌతికశాస్త్రవేత్తలకు కావల్సిన ఖరీదైన యంత్రములు, ఉపకరణములతో సమకూర్చబడిన ఏ ప్రయోగశాలను సిద్ధపరచుట అవసరమౌతుందో అటువంటి ఆవశ్యకతలను మానవ శరీరములో విద్యమానమైవున్న చేతన పూర్తిచేస్తుంది.

ఈరోజులలో విజ్ఞానముయొక్క ప్రతిపాదనలు,

బండరాయి మీద గీతలులాగ ప్రజలయొక్క ఆదర్శాలను తన ప్రభావక్షేత్రములోకి లాక్కుంటూవున్నవి. ఈనాటి ప్రామాణికతలు మరియు గతివిధులు దానితోనే ఆవరించబడివున్నాయి మరియు దానికి అనురూపమైన ప్రతిక్రియలను ఉత్పన్నము చేస్తున్నాయి.

ఆధ్యాత్మిక స్వరూపము ఒక విడంబనగా ❁ మారి పోయింది, ఫలితంగా దాని ప్రభావము సాధనారతులపై పనిచేయడం లేదు. వాతావరణమును ఉన్నతంగా మార్చటానికి సహాయపడటంలేదు. ఈ దుర్దశ సమయాన ఏవిధంగా విజ్ఞానము యొక్క ప్రత్యక్షవాదములు, యదార్థతలు అనుభవమౌతున్నాయో అదేవిధంగా ఆధ్యాత్మికతకుకూడా ఒకవేళ సశక్తమైన మరియు ప్రత్యక్ష ఫలితాన్ని ఇవ్వగలిగే సుయోగము వస్తే బంగారానికి తావి అబ్బినవిధంగా ఉపయుక్తమైన మంచి అవకాశము వచ్చినట్లు భావించాలి. విజ్ఞానము అనే శరీరము మరియు ఆధ్యాత్మిక ప్రాణచేతన ఈ రెండు కలసి పనిచేయగలిగితే అంతా ప్రాణవంతమైనదని గ్రహించాలి. ఒక ప్రాణవంతమైన ప్రపంచము సమగ్ర శక్తితో కొత్త విధానముతో కొత్త కళేబరములో ఆవిర్భవించింది. విజ్ఞానముతో ఏ గొడవాలేదు, ఆధ్యాత్మికతలో చోటుచేసుకున్న కురూపతకు చోటులేదు.

---

❁ విడంబన : అనుసరించుట, విస్తరించుట, కూడనిది చేయుట, ఉదాహరణకు రక్షకుడు భక్షకుడగుట.



## 7. త్రిధాభక్తి మరియు దానియొక్క అద్భుత సిద్ధి

ఉపాసన యొక్క నా ప్రయోగమును కొనసాగింది మరియు అది అనేకానేక పరీక్షల గీటురాళ్ళమీద పరీక్షించబడిన తర్వాత సరియైనది మరియు సశక్తమైనదిగా గుర్తించబడినది. ఈ ఆధారము మీదనే ఇప్పుడు ఈ ఆలోచన చెప్పుట, చేయుట అను వ్యవస్థ ఏర్పడినది, ప్రపంచానికి ఒక క్రొత్త సందేశము ఇవ్వబడుతున్నది, అది ఏమనగా ఉపేక్షించబడి, తిరస్కరించబడి, హాస్యాస్పదమైన విషయంగా వున్న ఆధ్యాత్మికతను ఒకవేళ పునర్జీవింపచేయగలిగితే అది విశ్వచేతనతో ఒక ఉచ్చస్తరీయ వాతావరణము జోడింపబడుతుంది. అప్పుడు భౌతిక విజ్ఞానానికి లాభానికి బదులు హాని, వినాశనమును కలిగించే సరంజామాను అధికంగా కూడబెడుతున్నదేమో అని ఆలోచించాల్సిన పని వుండదు. అందుచేత అది వుపయోగించటానికి సందేహించక్కరలేదు, భయపడనక్కరలేదు. వాస్తవంగా పెరిగిన విజ్ఞానపు చరణాలను ఆధ్యాత్మిక ప్రగతితోపాటు కలపగలిగితే మనము భూతకాలమునాటి సత్యయుగము కంటే ఇంకా మంచి స్థితికి చేరగలము. అదేవిధంగా నూతన ఆధారం ఎలా ఏర్పడినది; అనేది కూడా చూస్తే మనము ఇంకా ఎక్కువ ఉన్నతస్థాయి గల 'మహాసత్యయుగము'ను రాబోయేరోజులలో మన ఈ భూమి మీదే దింపితీరుతాము.

ప్రస్తుతకాలములో మనిషి చాలా పొట్టివాడు- వైజ్ఞానిక ఉపలబ్ధులను సమర్థులుగా చెప్పబడుతున్నవారు సంకీర్ణస్వార్థము

కొరకు వినియోగించడం వల్లనే అసంఖ్యాక సమస్యలు పుత్పన్నమయ్యాయి. అందుచేత ఈ పొట్టిదనమును సంకీర్ణస్వార్థపరత్వరూపంలో కూడా తీసుకోవచ్చును. సరిగ్గా ఇదేవిధంగా కపటమునుండి రక్షించబడిన ఆధ్యాత్మికత ఏదో ఒక అంగవైకల్యముతో, అవిటిరూపంతో మిగిలిపోయింది. దానినికూడా తమ యొక్క సంపన్నతతో, యశోకాంక్షతో అసాధారణమైన సఫలతలను పొందుటకొరకు వినియోగిస్తున్నారు. నామమాత్రపు సిద్ధపురుషులుకూడా తమ వరిష్ఠతను ఋజువుచేసుకునేందుకు తమను అధికప్రసన్నులను చేసేటటువంటి కుపాత్రులనైనాసరే వారి ఆధ్యాత్మికతద్వారా అధిక సంపన్నులుగా మార్చే ప్రయత్నములో పున్నారు. ఆ అనుదానముయొక్క ఉపయోగము తమ సొంత విలాసాలకు మరియు మహత్వాకాంక్షలను పూర్తిచేసుకొనుటకుతప్ప లోకోపయోగకార్యక్రమములకు ఏవిధంగానూ పుపయోగించబడటం లేదు.

మా ప్రయోగములో ప్రారంభంలోనే పరమసత్తా అనుగ్రహముతో ఏది లభించినా దానిని ఈ విశ్వవుద్యాన వనమును అధిక శ్రేష్ఠంగా, సమున్నతంగా మరియు సుసంస్కృతంగా చేయుటకే ఖర్చుచేయాలి అనే వ్రతధారణ చేయబడినది. మా సొంత జీవితమును బ్రాహ్మణోచిత నిర్వహణతోనే జరుపుకోవడము జరుగుతోంది. సాధారణ నాగరికస్థాయినుండి పెరిగి అధిక సౌకర్యములు ప్రతిష్టలు వంటి కాంక్షలను దరికి రానివ్వకుండా నెట్టివేయబడ్డాయి.

ఈ ప్రయోగములో అంతర్గతంగా మా ఆహార-



విహారాదులు, వస్త్రధారణ, నివాసము, వ్యవహారము మొదలైనవన్నీ అతి సామాన్యంగానే ఏర్పాటు చేయబడినవి. దేశములో అతి పేద వ్యక్తికి అతి చౌకగా లభించే ఆహరమే మా ఆహారము. వస్త్రములు శ్రామికస్థాయికి చెందినవారు ధరించే వస్త్రములే. మహత్వాకాంక్ష లేదు. ఆత్మ ప్రదర్శన ఎలా పుంటుందనేదానిలో సన్మానాలు, ప్రదర్శనలు, పేపర్లలో పేరువేసుకొనే అవకాశము వంటివి లేనేలేవు. పసిపిల్లలవంటి వ్యవహారము ఈ పృష్ఠభూమి ఏర్పాటు చేసుకున్నతర్వాత శారీరక మానసిక శ్రమ ఎంత దంటే దానిని ఏ పురుషార్థపరాయణుడైనా చేయగలుగుతాడు. దీనిని పూజ-ఉపాసన అనలేముకానీ, జీవనసాధన అని తప్పక చెప్పవచ్చు.

దీనితర్వాత నిర్ధారించబడిన పద్ధతిలో ఉపాసనా వంతు వచ్చినది. దీనియందు శ్రద్ధా-విశ్వాసములు లోతుగా ఏర్పడినవి మరియు ఎంత అవసరమైన పని వచ్చినా ఏవిధంగానూ ఉపాసనను ఆపే అవసరము రాలేదు. చింతన కేవలము సొంత లాభమునకు కాక, పరమార్థసంపాదన కొరకు జరిగినది. ఈకారణంగానే తమది అని చెప్పుకోదగిన ఏ సంపదా కూడబెట్టలేదు. పిత్రార్జితము చాలానే పున్నది మరియు దానిలో ప్రతి పైసా పరమార్థమునకు పుపయోగించే భవనాలు కట్టబడ్డాయి. ఈ జంఝాటమంతా తలనుండి దించుకున్నతర్వాత వ్యామోహాలనుండి విరక్తిచెందిన మనస్సు ఎంత ఖాళీ అయిపోయిందంటే దాని యొక్క వ్యాక్యూమ్ (శూన్యము) ఒక సశక్తమైన బ్రహ్మాండీయ ఆకర్షణాశక్తి వలె ఈశ్వరీయ అనుకంపను అజస్రవర్షంగా కురిపించినది. సామర్థ్యము ఎంతగా

వచ్చిపడిందంటే దానికొరకు నావైపునుండి నేను ఏ ప్రయత్నము చెయ్యలేదనే చెప్పాలి.

ఆధ్యాత్మికత సిద్ధులతో జోడింపబడినదని చెప్పబడుతుంది. మరి ఇవి మా చేతికి అందాయా? దీనికి జవాబుగా అవునని చెప్పాలి. వానినుండి ఇక్కడ కొన్ని ప్రసంగాలు చర్చించడము జరుగుతుంది. అవి సర్వులకు విదితమైనవే. ఇందుకొరకు ప్రతి ఒక్కరు తమ కనులతో తమ సొంత జ్ఞాన్నని సాక్షిగా చేసుకోవచ్చు. దానికొరకు ఏవిధమైన వెతకడం లాంటి పనులను చేయవలసిన అవసరము ఎవరికీ లేదు.

యుగసాహిత్య సృజనకూడా చాలా అధికంగానే జరిగినది. అది ఎన్ని భాషలలోకి అనువదించబడినదంటే దానిని ఒక మనిషి బరువుతో సమానమని తెలుసుకోవాలి. ఈ లేఖిని యొక్క ప్రతి పంక్తి ఎటువంటిదంటే ఎంతో పరిశోధన, లోతైన మంథన మరియు వ్యక్తిగత అనుభవపు ఛత్రఛాయలో వ్రాయబడినదిగా చెప్పవచ్చును. దీన్నిగురించి సామాన్యబుద్ధి చెప్పేదేమిటంటే ఈ పని ఒక వ్యక్తి ఐదు జన్మలు లేదా ఐదు శరీరములు ధరించినప్పుడే ఇంతటి సాహిత్యాన్ని సృజనచేయగలడు. ఈ ప్రయాసను కావాలనుకుంటే సిద్ధులలో లెక్కించవచ్చును.

రెండవ పని నవయుగాన్ని సృజన చేయటానికి నిర్వహించగల యోగత్య కలవారు, వారికి తోడుగా సహకరించేవారియొక్క విశాలమైన పరివారమును ఒకచోట ఏకత్రితము చేయుట. ఇదివరకు వారి సంఖ్య ఐదు లక్షలుగా



వుండేది. ఇప్పుడది పెరిగి 25 లక్షలుగా అయ్యింది. ఇదే క్రమములో ఒకటినుండి ఐదు, 5 నుండి 25, 25 నుండి 125 వరకు గణింపబడుతూ తీవ్రమైన వేగంతో ముందుకుపోతూ ప్రగతి ఆగదనే ఆశ్వాసన ఇస్తున్నది. క్షేత్రాల పరిధి, దేశాల పరిధి దాటి విశ్వమంతటా సజ్జనులను సంవర్ధన చేసే పని పూర్తిచేస్తుంది.

మూడవ సిద్ధి - దుష్ప్రవృత్తులకు వ్యతిరేకంగా సంఘర్షణ యొక్క అసాధారణమైన రణనీతిగల సైన్యమును సిద్ధపరచుట. దీనితోపాటు సత్ప్రవృత్తి సంవర్ధనకొరకు వేల సంఖ్యలో ప్రజ్ఞాకేంద్రాలు స్థాపించుట మరియు వాటి నిర్వహణ, గతివిధానాలను నవసృజనకు కావలిసిన సత్ప్రవృత్తులను రచనాత్మక ప్రవృత్తులుగా నిరంతరము అభివృద్ధి చేయుట.

వేలసంఖ్యలో నిర్మించబడిన ప్రజ్ఞాపీఠాల భవనాలను చూచినవారికి ఇది ఈ కాలపు అభినవ సృజన ఉద్యమమని తెలుస్తుంది. 'చార్‌ధామ్' నిర్మాణము చేసినవారికి ఎంత శ్రేయస్సు, కీర్తి లభించినదో దానితో పోలిస్తే ఈ సృజన కార్యక్రమము ఎంత గొప్పదో, ఎంత విలువైనదో, ఎంత విస్తృతమైనదో బోధపడి ఇది ఒక ఆశ్చర్యము అని తెలుస్తుంది. ప్రచారంలో వున్న కురీతులతో, అవాంఛనీయతలతో యుద్ధము చేయుడము రెండవ మహాభారతముతో సమానమనే చెప్పాలి.

ఈర్ష్యాళువులు, దుర్జనులు మరియు విద్వేషుల యొక్క ఆక్రమణ, నిజాయితీని ఏవిధంగా ఓడించలేక, పడగొట్టనూ లేకపోయింది. ఈ తథ్యము కేవలము మా సంకల్పంలో దగ్గరగా వున్నవారికి మరియు ఆ దుశ్చర్యలతో పరిచయమున్నవారికి

మాత్రమే తెలుసు. అయినా ప్రసంగాలు ఎప్పుడూ చర్చించలేదు, ప్రతిరోధానికి ఒక సన్నని కఱ్ఱను ఎత్తలేదు, అనాచారాలు ఎంతగా ప్రబలమౌతాయంటే వాటిని ఆ దైవీప్రయోజనాలతో విశ్వామిత్రుడు యజ్ఞమును ధ్వంసము చేసే షడ్యంత్రములతో పోల్చవచ్చును. భక్తుని రక్షణావిధానము ఎలా వుందనేందుకు ప్రమాణంగా ప్రహ్లాదుని, గజేంద్రుని, ద్రౌపదిని ఉదాహరణలుగా ఇవ్వవచ్చును. ఇంకొక సంబంధమును కూడా ఈరోజులలో దీనికి కలపటానికి అభ్యంతరమేమియు లేదు. దీనిని కూడా ఒక సిద్ధిగా చెప్పవచ్చు.

సహాయంకొరకు ఎవరిముందు చెయ్యి చాపను అనడము వెనుక ఏ అహంకార ప్రదర్శనా భావమూ లేదు, కానీ ఇది ఒక ప్రయోగపరీక్ష సమయము. భగవత్ప్రయోజనముకొరకు ఎక్కడినుంచైనా, ఏదైనా ప్రమాణికత ఉప్పొంగితే దాని శక్తిసంపద ఎంతగా వృద్ధిచెందుతుంది? దీనికి పురాతన ఉదాహరణగా హనుమంతుని చెప్పుకోవచ్చు. నూతన ఉదాహరణ ప్రస్తుత సమయము యొక్క ఈ ప్రయోగపరీక్ష అని తెలుసుకోవాలి. గంగామాత యాచన చేయనప్పటికి హిమాలయము ఏ విధంగా ఎండని జలరాశిని ప్రసాదిస్తూ ఉన్నది? చేపట్టిన క్రియాకలాపాలలో ఎంత జనశక్తి, ఎంతటి ధనశక్తి, ఎన్ని సాధనాల అవసరము ఉంది? దీనిని సుదామాపురిని ద్వారకాపురిగా మార్చటమనే ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ దృశ్యమును సిద్ధిస్థాయిలో లెక్కించవచ్చును.

తనకంటే వెనుకబడినవారికి, దుఃఖితులకు అవసరాలకు సహాయపడటము మానవీయ కర్తవ్యము. క్రిందపడ్డవారిని లేవదీయడము, లేచినవారిని పరిగెత్తించడంలోనే సామర్థ్యము



కలవారు పూర్తిస్థాయిలో సహాయము చేయగలరు. ఈ సుదీర్ఘ జీవన అవధిలో ఎంతోమందికి, ఎన్నో భౌతిక, ఆధ్యాత్మిక సహాయములు చేయడం జరిగింది. ఈ ప్రసంగము అసాధారణ రూపంతో విస్తృతంగా వున్నదికానీ, ఈ చర్యమీద ప్రతిబంధము ఏర్పరచబడినదంటే, ఇచ్చినవారి అహంకారం అధికము కావచ్చు. తీసుకునేవారు ఆ ఉపకారమును తమకు అవమానంగా భావించి సంకోచగ్రస్తులు కావచ్చు.

సిద్ధులు కాక ఇంకా ప్రత్యక్షప్రమాణాలు కావాలంటే ఈ లెక్కలో ఇంకొక శృంఖల కలదు. ఈరోజులలో 80 సంవత్సరములు వచ్చేసరికి శరీరము దాదాపు శిథిలమైపోతుంది మరియు మృత్యువు సమీపమునకు వెళ్ళేందుకు సిద్ధమౌతుంది. కానీ ఇక్కడ దృశ్యము వేరుగా వున్నది. శరీరము, మనస్సు, సంకల్పము మరియు పురుషార్థము ఎలా ఉన్నయంటే - ఏ స్థాయిలోనైతే వయోవృద్ధుడైన ద్రోణాచార్యుడు ధనుస్సు ఎక్కుపెట్టి లక్ష్యాన్ని భేధించేవిద్యను తన అంత్యకాలము వరకు ఇస్తూనే వున్నారు. వృద్ధాప్యములో యవ్వవనము ప్రాణవంతంగా వుంటుందనే స్థాయియే ఈ ప్రయోక్తకు ఒక ఘనస్వరూపము.

చర్చ అనావశ్యకము, అప్రాసంగికము మరియు అహంకార స్థాయి వర్ణన అని అనుకోకూడదు. ఎందుకంటే శరీరము లేనప్పుడుకూడా కొంత పరిశోధన చేసి చెప్పటానికి ఉత్సాహము ఉన్న వారికొరకు ఈ సుదీర్ఘ ప్రసంగము మిగిల్చి వదలివేయబడినది.

# 8. నిజమైన ఆధ్యాత్మవాదంలో నిహితమై వున్న విలక్షణ శక్తి

ఇక్కడ ఇన్ని పంక్తులు ఎందుకొరకు వ్రాయబడినవంటే శరీరబలము, సంపదాబలము, బుద్ధిబలము, పదవి మరియు సహాయకుల బలము చాలాకాలంనుండి శ్రేయస్సుకు, చర్చకు అధికారులుగా వున్నాయికానీ, ఆధ్యాత్మిక సాధన ఆధారంగా జనించే ఆత్మబలంకూడా ఉపేక్షణీయము కాదనేది కూడా మర్చిపోరాదు. అవి అప్రామాణికమైనవి కాదు. మోసపూరితములు కాదు. గడబిడ కేవలము ఎందుకు అవుతుందంటే ఎక్కడైతే దానితో కలసిన సిద్ధాంతాలను మర్చిపోయి మరియు కొన్ని మంత్రతంత్రాలతో ఆకాశాన్నంటే కోరికలు కోరడంవలన అక్కడవి ఫలించకపోవడం వలన నిరాశ, నాస్తికతా పుట్టుకొస్తున్నది.

వ్యక్తిగత లాభముయొక్క పరిధిలోనే తననుతాను బద్ధుడిని చేసుకునే వ్యక్తి తన సంకీర్ణతలో తాను ఎంత ఎక్కువ లీనమౌతాడంటే ఇతర దుష్ప్రవృత్తులు ఈ ఆధారంగానే పుడతాయి. ఆధ్యాత్మికక్షేత్రంలోకూడా ఎవరైతే ఇదే నీతిని అవలంబిస్తారో వారి గరిమ ఒకవిధంగా సమాప్తమైపోతుంది. తనకొరకు స్వర్గము-ముక్తి, రిద్ధి-సిద్ధుల చమత్కారములు ప్రదర్శించడం, ప్రజలనుండి పూజాసామగ్రులు సేకరించడము, తననుతానే దేవతల ఏజెంటునని చెప్పి వారిద్వారా తెలివితక్కువ మనుష్యులకు వారి



పాత్రతకు తగని కోరికలు తీరుస్తామని ఆశ్వాసన ఇవ్వడము, ఇలాంటి పనులు చేసేవారితో కలిస్తే వారి పూజలు, పారాయణలు, భజనలు, కర్మకాండలు తుచ్ఛమైన స్థాయిగా తెలుసుకోవాలి. దీనివలన ఆధ్యాత్మికశక్తి పెరగదు సరిగదా తరిగిపోతుంది. ఈశ్వరునికి దగ్గరగా వున్నామని వారికి దర్శనం చేయిస్తామని, ఆయన కోర్టులో దర్బారీగా తయారై సాన్నిధ్యము, సామీప్యము, ముక్తి వంటి వాటిని కొల్లగొట్టుకోవడము, ఇతరులకంటే తమనితాము వరిష్ఠులమని భావించడము ఇదంతా నీచమైనది, క్షుద్రమైనది. ఇలాంటి విధానములు నిజంగా భగవద్భక్తుల లెవరికైనా కొంచెముకూడా శోభనివ్వదు. ఇదంతా ఎలాంటిదంటే సేఠ్‌లు, షావుకార్‌లు మరియు రాజకీయనాయకులు ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో ఆనందంగా మజా చేసుకునేవారి మానసికస్థితి వంటిది. ధనవంతులు, నౌకర్లకు, సేవకులకు, తమను పొగిడేవారికి, చెంచాగాళ్ళకి బహుమతులు పంచుతుంటారు. ఈశ్వరుని సామర్థ్యమును వాళ్ళతో సమానంగా చేసే మానసికస్థితి సాధకునిగా-ఉపాసకునిగా ఉండేవారికి, ఆధ్యాత్మికవాదికి ప్రమాణము కాదు.

నిజమైన ఆధ్యాత్మికవాది లోకసేవకుడిగానే వుంటాడు. సామాన్యప్రజల సమస్యలకు ఆధ్యాత్మిక ప్రయోగంలో సమాధానము లభించకపోతే దాని శ్రేష్ఠత పూర్ణమెలా అవుతుంది? మరియు దుష్టత, దుర్మార్గము ఏవిధంగా ఓడిపోతుంది? అప్పుడు

భగవంతుని ఈ వుద్యానవనము ఎండిపోయి, వాడిపోయి, నష్టమై, భ్రష్టమైనట్లు కనిపిస్తుంది. మూర్ధన్యులైనవారు లోకకళ్యాణమును తమ కర్తవ్యక్షేత్రంలోకి తీసుకోకపోతే, ఆదర్శవాదమునకు, సుఖ-శాంతులకు, ఉత్కృష్టతకు, ప్రగతికి అవసరమైన సహయోగము, సద్భావము మరియు సంయమము, సదాచారముల యొక్క వాతావరణమే ఏర్పడదు. ఈనాడు ప్రత్యక్షవాదమని మరియు పెరిగిన వైభవము అని ఏ అనాచారము ప్రబలిందో దానిమీద అంకుశము ప్రయోగించటానికి ఆధ్యాత్మతత్త్వజ్ఞానులంతా కలసి రాబోయే యుద్ధానికి ఎదురు నిలవాలి. ఆ దిశలో వారు కనుక ఉపేక్ష వహిస్తే వారినికూడా విలాసవైభవముల వంటి మహత్వాకాంక్షలతో పీడింపబడుతున్న తుచ్ఛుల స్థాయిలోనే లెక్కించాలి. వారికి ఋషులు, తపస్వుల స్థాయి గౌరవము ఏవిధంగానూ ఇవ్వబడదు.

ఎప్పుడైతే ఈ దిశగా ముందుకు సాగమని మార్గదర్శకుని ఆదేశము లభించినదో అప్పుడే ఈ తథ్యమును గురించి దాని అసాధారణ శక్తిని గురించి తెలిపారు. ఆదర్శవాదాన్ని అభివర్ధన చేయటానికి ఆధ్యాత్మికత సహాయపడుతుందనే విషయాన్ని సైద్ధాంతిక తత్త్వజ్ఞానదృష్టితో తెలుసుకొనవచ్చును. కానీ చెడును తొలగించి, మంచిని పెంచడములో మంచి మార్పును సమర్థవంతంగా తెచ్చే శక్తి ఉందనే విషయము స్పష్టమవదు. ఒకవేళ ఈ విశేషతను సిద్ధింపజేయలేకపోతే ధర్మనిష్ఠే తప్ప మరియేదైనా



పెద్ద ప్రయోజనము సాధించే ఆశకుడా పెట్టుకోకూడదు. విశేషముగా ఈనాడు పెరిగిపోతున్న పతనానికి దారితీసే ప్రవాహాన్ని ఆపటానికి, దానిని ప్రచండతతో పాటు సృజనాత్మక ప్రయోగాలను ఉపయోగించుకోవడము చాలా అవసరము. వ్యక్తిగతంగా ప్రఖరత పొందటానికి కూడా ఇటువంటి శక్తే కావాలి. కేవలము పరలోకము గురించి, పరోక్షజగత్తు గురించి చర్చిస్తూ ఈ లోకమును సవరించి సంతులన చేసి, లేపి సుఖశాంతులతో నింపటానికి ఉపయోగపడే శక్తి ఈనాడు లేదు. ఈనాడు పరిపూర్ణమైన శక్తితో కూడిన భక్తి చాలా అవసరము. ఆవశ్యకము కూడా.

నా మనస్సులో భక్తియొక్క సంబంధము కేవలము భావసంవేదనల వరకే పరిమితము అనే అసమంజసము ఉన్నది. దాని పూర్ణత శక్తి తో సంయుక్తమగుటలోనే ఉన్నదా? ఈ శక్తి గురించి ఇంకొక ప్రయోగ పరీక్షణలు జరపాలి. భౌతిక విజ్ఞానము ద్వారా అందించబడిన ఉపలబ్ధులతో పోల్చి దానితోపాటు ఇప్పటి వరకు వున్న వికృతులను తిరగద్రిప్పి దాని స్థానములో ఉపయోగకరమైన వాతావరణమును ప్రవేశపెట్టగలమా? ఉపాసనాక్షేత్రములో అడుగులు ముందుకు సాగాయి కానీ అణచలేని అభిలాషలు అని దేనినైతే అంటామో అటువంటి శక్తే ఆధ్యాత్మికతలో వుండితీరాలి, లేకపోతే పట్టాలు తప్పిన ఇంజనును యథాస్థానములో పెట్టడము వంటి ప్రయోగము ఎలా కుదురుతుంది అనిపించేది.

మార్గదర్శకులు ఉత్సాహముతో కూడిన ఔచిత్యమును వివరించి దానితోపాటు సొంత వున్నతిని కూడా జోడించారు. ఎందుకంటే కాలప్రవాహమును మార్చగల శక్తి ఉద్భవించాలి. అది మహాక్రాంతి స్థాయి యుగపరివర్తనను తీసుకురావాలి. ఎవరో ఒకరు ముందుకు రావాలని ఆలోచించేవుంటారు. అలాంటప్పుడు ఎవరివద్ద జన్మజన్మాంతరాల సంచిత సుసంస్కారాలు వున్నాయో అతనినే పూర్ణుడైన విశ్వాసిగా ఎందుకు తయారుచేయకూడదు? ఆ ఉదాహరణనే ప్రత్యక్ష ఉదాహరణగా అందిస్తూ ఈ ప్రత్యక్ష వాతావరణమును శ్రద్ధారహిత స్థితినుండి శ్రద్ధామయముగా మార్చే ఆవశ్యకతను పూర్తిచేయాలి. జిజ్ఞాసువుల కుతూహలము మరియు శక్తిప్రవాహ సహకారముతో సమన్వయపరచటానికి ఎలాంటి అడుగులు పడుతున్నాయంటే వీటి ఆధారముతో భవిష్యనిర్మాణదిశలో ఏదో ఒక పెద్ద ప్రయోజనము సాధించగలము అనే ఆశాకిరణాలు ఉదయిస్తున్నాయి.

పైన చెప్పబడినదేమిటంటే ఈ పంక్తులు వ్రాసిన లేఖకుడు భక్తిలో, శక్తి కలవడాన్ని అనుభవించారు మరియు చమత్కారాలెన్నో చూశారు. అప్పటినుండి ఎవరిముందు చేయిచాచకుండా అసాధారణస్థాయిలో పనులు పూర్తిచేయాలనే కోరిక ఎప్పటినుండి వున్నదో అప్పటినుండి ఈ జనబలము, ధనబలముకూడా అందినాయి.



## 9. భక్తితో కూడిన శక్తి

1958లో సహస్రకుండీయ మహాయజ్ఞము యొక్క విజయవంతమైన ప్రయోగము, పరీక్షణలు శ్రద్ధావిశ్వాసాలను ఎన్నోరెట్లు పెంచాయి. మరియు తర్వాత నిర్దేశించిన పనులు వరుసగా జరిగినవి, దానినిగురించి వివరణ ఇంతకుముందే ఇవ్వబడినది. సాహిత్యసృజన సంఘటన, ఖర్చుతో కూడిన కేంద్రాల వ్యవస్థ, అభావగ్రస్తులకు సహాయపడడము అనే పనులన్నీ ఎలా జరిగిపోతున్నాయంటే ఈ పనులన్నింటినీ ఎవరో పూర్తిచేసి దాని శ్రేయస్సును నాకు అనాయాసంగానే అందించాయనిపిస్తుంది. ఇది వ్యక్తిగత సాఫల్యము అనుకోకూడదు. ఎవరిదో పురుషార్థము యొక్క ఫలితము ముందుకొచ్చినది లేదా భక్తితో పాటు శక్తికూడా అవిచ్ఛిన్నంగా కలసివున్నది అని అనుకోవాలి. యుద్ధరంగాన పోరాడే సైనికునికి కావల్సిన సామగ్రి ఏర్పాట్లను ఏవిధంగా రక్షణ విభాగము ద్వారా అందియ్యబడుతుందో అదేవిధంగా నిర్దేశక శక్తి తన సంకేతాలమీద నడిచేవారికి కావల్సిన వ్యవస్థనంతా తానే చేయిస్తుంది.

వ్యక్తిగత ప్రయాసతో జరిగేవి సంభవమనిపిస్తుంది.

చిన్న పనులు పూర్తిచేసిన తర్వాత నిర్దేశకుడు తను ఆడించే బొమ్మలో ఎంత సామర్థ్యమును నింపాడంటే అది సంకేతముల సూచనలతోటే మనుష్యును మోహింపజేసేవిధంగా నృత్యాభినయము చేయగలిగినది. ఇదంతా జరిగాక ఎంత బరువు మోపబడినదంటే ఆ పనిచేయడము మనిషికి కల్పనలో కూడా జరుగదు. అలాంటి దాన్ని ఆ అదృశ్యసత్తాయే పూర్తిచేయగలదు. ఏదైతే ఇంత విస్తారమైనదాన్ని నిలబెట్టిందో అది మనిషి చేసే కొంటె చేష్టలను కొంత హద్దువరకే సహిస్తుంది. ఎప్పుడు అది దురహంకారమై మర్యాదలను అతిక్రమిస్తుందో అప్పుడు చెవి పట్టుకుని సరైన దారిలోకి లాక్కురావటానికి దెబ్బకూడా వేస్తుంది. దీనినే యుగపర్తివర్తన పృష్ఠభూమిగా చెప్పవచ్చు. ఇదే 21 వ శతాబ్ది ఉజ్జ్వలభవిష్యత్తుయొక్క పరికల్పన, మహాక్రాంతియొక్క అభూతపూర్వ పరియోజన.

ప్రస్తుతము ప్రయోజనాలకొరకు కొంత దృశ్యరూపములో మానవ ప్రయత్నాలలో అంతర్గతంగా ఏదైతే సంభవమో దానిని యుగనిర్మాణయోజన గత కొద్ది సంవత్సరాలుగా చేస్తూనేవున్నది. దానిద్వారా లభించిన సాఫల్యము మానవీయ పురుషార్థముతో చేయగలిగినదిగా అంగీకరించవచ్చును. మానవీయ పురుషార్థము మరియు



సాధనాల సమన్వయముతో చరిత్రలోనే చాలావరకు ఏవి సాధించబడినాయో వాటిని అసాధారణము మరియు ఆశ్చర్యజనకమైనవిగా గుర్తించవచ్చు. ఈ ఆధారముగా మిషన్ యొక్క కనిపించే ప్రయత్నాలు ఎలా జరిగాయో మరియు వాటి ప్రతిఫలములు ఎలా లభించాయో ఆశ్చర్యజనకమైనదిగా లెక్కించవచ్చు.

పూర్తియిన పనితో పోలిస్తే చేయవల్సిన పని వేల, లక్షల రెట్లు అధికంగా వున్నది. అది అదృశ్యజగత్తులకు సంబంధించినది. మరియు సూక్ష్మస్థాయికి చెందినదికూడా. దానియొక్క వేళ్ళు చేతనాక్షేత్రముయొక్క సూక్ష్మజగత్తులో అసాధారణమైన లోతులలో దిగబడివున్నాయి. ఈనాటి వికృతులుకూడా అభూతపూర్వమైనవి. వాటిలో మార్పులు తీసుకొచ్చి పరిష్కరించుట మొదలుపెట్టడము కూడా అభూతపూర్వమనే చెప్పాలి.

భూతకాలములో అవినీతి నిర్మూలన మరియు నీతిని స్థాపించుట సమానంగా జరుగుతుండేది. కానీ ఆ పరివర్తన సీమిత క్షేత్ర స్థాయివరకే జరిగినది. భూతకాలములో సాధనాలు మరియు వాహనాల లోటువలన ప్రపంచము ఇంత దగ్గరగా రాలేదు. కానీ ఈనాడు సమస్త ప్రపంచాన్ని ఒక పెద్ద గ్రామములాగ

చూడవచ్చును. ప్రగతి మరియు అవగతి సమస్యలు సమస్త విశ్వమును కొద్ది తేడాతో ఒకే స్థాయిలో ప్రభావితము చేయగలవు. ఈ కారణంగానే సమయము యొక్క వ్యాపకపరివర్తన ఏ స్థాయిలో ఎన్ని సమస్యలతో ఎంత విస్తృతముగా వున్నదంటే ఇప్పటివరకు దానిలో తీసుకొచ్చిన మార్పులు, పరివర్తనలలో తేడాను చూస్తే అద్భుతము, అనుపమానము, అభూతపూర్వము అని చెప్పవచ్చు. ఇందుకొరకు సాదాసీదా ప్రయత్నము చేస్తే సరిపోదు. ఎంత ప్రబలమైన, ప్రచండమైన, ఎంత సశక్తంగా, ఎంత వ్యాపకస్థాయిలో పని జరగాలంటే అది అసాధారణమనే చెప్పాలి.

వైజ్ఞానికులు ప్రపంచమును అధిక సుఖమయము చేయటానికి కల్పనలను తక్కువగా యేమీ చేయలేదు. వారు అసాధారణమైన మూసను తయారుచేయటానికి అద్భుత ప్రయోగాలు చేయుటకు సాధనాలను కూడగట్టుటకు చాలా శ్రమపడ్డారు కానీ అందులో ఒకే ఒక లోటున్నది. అదేమిటంటే భౌతికకక్ష్యలో భౌతిక ఉపచారములద్వారా సరిచేయడం మీదనే విశ్వాసమును చూపిస్తారు. ఆకాశముమీద ఆధిపత్యము సంపాదించడము, సముద్రము మీద అధికారము సంపాదించడము, ప్రకృతి



సంపదలను ఇంకా విపరీతంగా లాక్కోవడము మరియు అనుపయుక్తమైనవాటిని నష్టపరచే ఉపకరణములను వెదకడము, సంపదను ప్రోగుచేసుకోవటానికి క్రొత్త క్రొత్త మార్గములు అన్వేషించడము వంటి ప్రణాళికలే తయారౌతున్నాయి. వాటిని 21 వ శతాబ్దపు సమున్నత ప్రణాళికలు అని చెప్పవచ్చును. భౌతిక విజ్ఞానము సమర్థమైనదని ప్రజలు ఒక స్థాయివరకే విశ్వసిస్తారు. వారు ఇప్పటివరకు ఒకదానిని మించి ఒకటిగా పెద్దపెద్ద విజాయాలనే అందించారు. తమ ఆవిష్కారములతో ఒక మాయాలోకం వంటి పరిస్థితులను వుత్పన్నము చేశారు. అయితే భవిష్యత్తుకొరకు వారియొక్క ప్రణాళికలు, అవధారణలు ఎన్ని వున్నాయో అవన్నీ ఎందుకు పూర్తికావు?

ఈ విధంగా ఆలోచించినవెంటనే తక్షణమే రెండవ పక్షము అర్థమౌతుంది. వీరు భౌతిక ఉపలబ్ధులతో కొద్దిమంది సమర్థుల కొరకు సాధనాలను పెంచుట, సౌకర్యములను పోగేయడము తప్ప మానసిక క్షేత్రంలో చొరబడివున్న వికృతులను పోగొట్టుటకు మరియు మానవీయ వ్యవహారంలో సద్భావనల వృద్ధికి ఏమి చేయాలనే దానికి సంబంధించిన ఆధారాలను ఏమీ అందివ్వలేదు. ఇటువంటి పరిస్థితిలో విజ్ఞానమాధారంగా

ఇంకా ఏదైనా ప్రగతి జరిగితే అది వర్తమాన ప్రచలనములనే వుత్తేజపరుస్తుంది. దానిలో మానవీయ ఉత్కృష్టతలోని ఏ భాగమూ కలవదు మరియు దేనితో జనసామాన్యముయొక్క మానవీయగరిమ యొక్క మర్యాదలు కలవాలో అలా జరిగే సంభావనే లేదు. అలా జరుగకపోతే సంపన్నత, సమర్థతతో పాటు అవినీతి పెరుగుతుంది. అందువలన ప్రస్తుతము ప్రగతియొక్క ప్రణాళికలు భయానకమైన విపన్నతలు కలిగించడముతప్ప ఏవిధమైన లాభమును అందివ్వలేవు.

సమస్యలు ప్రత్యక్షవాదంతో కలసిన అనైతికత కారణంగా ఏర్పడినవి. వేళ్ళను నరకకుండా విషవృక్షముయొక్క కొన్ని ఆకులను త్రుంచితే ఏమి లాభముంటుంది? ఒక పేరుతో వచ్చే ఆపదలు ఇంకో పేరు, రూపముతో వస్తాయి. అది తప్ప వైజ్ఞానిక ఉపచారములవలన ఏమీ మార్పు జరుగబోదు.

పురాతన సత్యయుగము గుర్తుకొస్తున్నది, ఈనాటి సాధనాలతో పోలిస్తే ఆనాడు చాలా తక్కువ. కానీ తోడుగా సద్భావనలు సమున్నతంగా వుండటంవలన దేనినైతే ఈనాటి ఇతిహాసకారులు ఏవిధంగా స్వర్గము ఉండాలని ప్రతిపాదిస్తున్నారో అలా వుండేది. ఆ పరిస్థితులు



తపస్వులైనవారి ద్వారా సూక్ష్మజగత్తుయొక్క చేతనాక్షేత్రముయొక్క పరిష్కారము ద్వారా సంభవమయ్యేవి. నేటికి కూడా అదే ఏకమాత్ర వికల్పము. దేనిద్వారా మనిషి దేవోపమైన సద్భావనతో, సత్ప్రవృత్తులతో వృద్ధి చెందవచ్చో, ఏది లేని కారణముగా ఇన్ని సమస్యలు వుత్పన్నమయ్యాయో దానిద్వారానే అన్ని సమస్యలకు సమాధానము దొరుకుతుంది.

సత్యయుగము - ఋషియుగము. ఋషుల దగ్గర ఒకే ఒక శస్త్రము వుంటుంది. అది వారి తపోబలము. వృత్రాసురుని అనాచారానికి దధీచిఋషి ఎముకలతో తయారచేసిన వజ్రాయుధము ప్రచండంగా పనిచేసింది, దానికే ఇంద్రుడి వజ్రాయుధంగా పేరొచ్చినది మరియు అది వృత్రాసురుని ద్వారా వ్యాపించిన అవాంఛనీయతనంతా తొలగిపోయేలా చేసింది. ఆనాడు విశ్వామిత్రుడుకూడా అసురత్వమును తొలగించటానికి ఎటువంటి తపోయజ్ఞము చేశాడంటే దానితో త్రేతాయుగంలో సత్యయుగపు సుసంస్కారము తిరిగొచ్చింది. భగీరథుని తపస్సుద్వారా ఇటువంటి సత్పరిణామాలే అందించబడినవి.

ఈ మధ్య కొంతకాలముక్రితము యోగి

అరవిందులు, రమణమహర్షి, శ్రీరామకృష్ణపరమహంస స్థాయి ఆత్మలు ప్రచండ ఆధ్యాత్మిక మార్గములను అవలంబించిన కారణంగానే భారతదేశమునకు నూతన ఆశ్వాసన ఇవ్వగల డజనులకొద్దీ మహామానవులు ఒకేసారి వుద్భవించారు. బుద్ధుని యొక్క సాధనకూడా తత్కాలీన వాతావరణములో జరిగిన పరిస్థితులను చక్కదిద్దుటకొరకే అని తెలుసుకోవాలి.

గత 50 సంవత్సరాలలో ఎంత మంది సహ యోగులు, అనుగాములు ఉత్పన్నమైనారంటే వారికి భౌతిక స్థాయి మహాక్రాంతి బాధ్యత అప్పగించబడినది మరియు మాకు ఉచ్చస్థాయి తపశ్చర్యకొరకు అవకాశము లభించ గలదు. మార్గదర్శకుని సూచలననుసరించి 90వ వసంతము నుండి నాకు సూక్ష్మజగత్తులో ఒక భావనాత్మక మార్పు తెచ్చుట కొరకు నేటి పరిస్థితులు అవసరమైన ఒక విశిష్ట తపస్సాధన చేయమని నిర్దేశము లభించినది. ఆ రోజు నుంచే ఆ ప్రయోగాలు తక్షణమే అమలుపరిచాను. సైనిక క్రమశిక్షణను పాటించే వారికి అవును, కాదు అనే ప్రసక్తి రాదు కదా!



## 10. ఆశ్వాసనము మరియు అనురోధము

క్రీస్తు శకం 90 వసంత పంచమి నుండి ఏకాంత స్థాయిలో మొత్తము సమయమంతా గడపటానికి సమగ్ర ఆధ్యాత్మిక సాధనతోకూడిన నా భావికార్యక్రమము యొక్క పరిచయమును తెలుసుకొన్నతర్వాత, ఎవరైతే యుగనిర్మాణము యొక్క అభినవ యోజనలో క్రొత్తగా ఇప్పుడిప్పుడే వచ్చిచేరారో వారిలో కొంత గందరగోళము జరిగినట్లు కనిపించినది. వారికి ఎక్కడ కష్టము కలుగుతుందంటే సమర్థుడైన సేనానాయకుడితో నేరుగా సంపర్కము కలిగివుండటమువలన చేసే పనులు సఫలతా పూర్వకంగా జరుగుతాయి, కానీ వారు ఇకముందు ఎవరిని అనుసరించి నడువగలరు? సాధనములు ఎలా సంపాదించు కుంటారు? ప్రోత్సాహము మరియు సహయోగము ఎక్కడినుండి లభిస్తుంది? ఇలాంటి వారందరికి సందేశము పంపించబడినది. ఏమని? సూక్ష్మస్థాయి గతివిధులను స్వీకరించినప్పటికి మేము మా ప్రత్యక్షబాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలము. ఆ పని స్థూలశరీరము ద్వారా చేయబడేవిధంగా ప్రత్యక్షగతివిధుల వలె ఉండకపోవచ్చును, కానీ సూక్ష్మచేతనలో ఎంత సామార్థ్య మున్నదో తెలుసుకోవాలంటే అది సూక్ష్మజగత్తుకే పరిమితము కాదు, ప్రత్యక్షజగత్తునుకూడా ప్రభావితము చేయగలిగే శక్తివంతమైన

భూమికను నిర్వహిస్తూనేవుంటుంది.

శాంతికుంజ్ మా ప్రత్యక్షశరీర రూపంలో నిలచివున్నది. అలాంటప్పుడు దానితో సంబంధించినవారికి అవసరమైన ప్రేరణలు మరియు ప్రకాశకిరణములు కూడా లభిస్తూనే వుంటాయి, దానియొక్క శక్తి మరియు కాంతితో ప్రపంచమంతటా మహత్వపూర్ణ ప్రయోజనములు చురుకుగా సాగుతాయి. రాబోయేరోజులలో ఎవరికీ కూడా 'నేను లేను' అనే బాధ వుండదు. ఇంకా బీజము వృక్షముగా మారి వేలాది, లక్షలాది బీజములను ఉత్పన్నము చేసే దృశ్యము కనిపిస్తుంది. ప్రత్యక్ష భూమికను నిర్వహించలేనంతమాత్రాన మృత్యువు వచ్చినదని ఎవరూ అంగీకరించకూడదు. దివ్యతత్త్వములు ఎప్పుడూ మరణించవు. శరీరమును మార్చుకున్నంతమాత్రాన ఆత్మసత్తా యొక్క అస్థిత్వము మారుదు. ఆత్మ సశక్తంగా వుంటే, ఆ స్థూలశరీరము యొక్క భారము, బంధనము తొలగిపోయాక ఇంకా ఎక్కువ వేగవంతంగా పనిచేయడము తెలుస్తుంది. భారతీయ పరంపరలో జన్మదినము చేసుకోవటానికి ఇదే కారణము. మృత్యుదినమును గురించి ఆశ్వీజ పితృపక్షములో క్లుప్తముగా చెప్పబడుతుంది.

స్వామిరామతీర్థ మరణించే ముందు 'మౌత్‌కేనామ్ ఖత్' (మృత్యువు పేరిట ఉత్తరము) అనే పేరుతో ఒక దస్తావేజు వ్రాశాడు. చాలా పెద్దదైన మార్మికమైన దాని సారంశమేమిటంటే



'శరీర భారము మోసుకోవడంవలన నేనేమి చేయగలనో అది చెయ్యలేకపోతున్నాను. అందుచేత ఈ బరువును తీసివేస్తే గాలితోపాటు, వెన్నెలతోపాటు, కిరణములతోపాటు, వసంతవర్షములతోపాటు ఎంతో ఉపయోగకరముగా వుండగలను మరియు అధిక ప్రసన్నతతో కూడిన ఉల్లాసమును రసాస్వాదన చేయగలను.'

80 సంవత్సరములు జీవించిన తర్వాత ఇంకా జీవించాలనే కోరిక కొంచెముకూడా లేదు, కానీ నా ఇష్టానుసారము జీవించలేను, మరణించలేను. నియంత ఇచ్ఛానుసారమే జీవించుట లేక మరణించుట జరుగుతుంది అనేది మాత్రము నిశ్చయము. శరీరము లేకుండా చాలా చేయవచ్చును. దీనికి సంబంధించిన పూర్వాభాసము ఈరోజులలో చాలా జరుగుతున్నది. ఏకాంత సేవనముతో పాటు వుంటే నిష్క్రియత కనిపించడంతో స్ఫూర్తివంతమైన ఈ శరీరములో వున్నప్పుడు చేసినదానికంటే ఇప్పుడు చేసేదానిలో ఏ లోటూ రాదని పరీక్షించ బడుతున్నది. తేలినదేమిటంటే ఈ స్థితిలోనే సీమితమైవున్నదాన్ని పరిమితము లేకుండా ఎక్కువ సామర్థ్యమును పరిచయము చేసే సహాయము లభిస్తుంది. జీవించినప్పటికంటే శరీరము లేనప్పుడు సమర్థత మరియు సక్రియత చాలా అధికంగా పనిచేస్తాయన్నది అనే

ఆధారంతో విశ్వాసము పరిపక్వమైపోయింది. ఈ మాన్యత **ఆధారంగానే ప్రజ్ఞా పరిజనులకు విశేషంగా చెప్పబడుతున్నదేమనగా కళ్ళకు కనిపించనంతమాత్రాన ఉదాసీనులు కావద్దు మరియు మేము వారికి అధికమైన ప్రేమను, అధికమైన గొప్పదనమును, అధికమైన సామర్థ్యమును, సహయోగమును ఇవ్వగలిగే స్థితిలోనే, ఈ పాంచభౌతిక శరీరము మట్టిలో కలసిపోయిన తర్వాత కూడా వుంటాము అని నిరంతరము అనుభూతి చెందండి. ఎవరు పిలుస్తారో, ఎవరు వెతుకుతున్నారో వారికి మేము ఎదురునిలబడి సమర్థవంతమైన సహయోగాన్నిస్తూ కనిపిస్తాము.**

ఆధ్యాత్మికతయొక్క సమర్థత, కనిపించే విజ్ఞానముతో పోలిస్తే ఏమాత్రము తక్కువ కాదు. ఈ అసమంజసములో ఇంతకాలము జీవించి కోరిన ప్రయోగదిశలో నిరంతరము వుండి బాగా తెలుసుకున్నదేమంటే ఆత్మబలమే ప్రపంచంలోని అన్ని బలాలతో పోలిస్తే అధిక సమర్థవంతమైనది. విజ్ఞానము జడపదార్థముల వరకే, ఆధ్యాత్మికత జడమునుకాదు, చేతనను కూడా ప్రభావితము, పరిష్కృతము చేయుటలో సామర్థ్యము కలిగివున్నది. దానిని అమృతము, పరశువేది, కల్పవృక్షము, కామధేనువు మున్నగు పేర్లతో అలంకారికముగా. ఈ కథనము సత్యము అని తెలుసుకుంటాము.



## 11. నా భవిష్యవాణి

ఇప్పుడు భవిష్యత్తు విషయము వస్తుంది. ఇందులో ప్రచారములో వున్న దుష్ప్రవృత్తుల ఉన్మూలన, అభావనల నిరాకరణ, సదాశయముల అభివర్ధన ముఖ్యమైనవి. విజ్ఞానము ఎంత ప్రయత్నము చేసినప్పటికి కాలముయొక్క ఈ కోరికలను పూర్తిచేయలేదు. కానీ చింతన, చరిత్ర, నడవడిలో ఉత్కృష్టత అసాధారణంగా పెరిగితే అది అన్ని సమస్యలను సునాయాసంగా పరిష్కరిస్తుంది అని విశ్వసించవచ్చును. వీటినే ఈరోజుల్లో సర్వనాశనము మరియు ఖండప్రళయము వంటి విభీషికలుగా అంగీకరించడము జరుగుతున్నది.

చేతనలో ఇటువంటి శక్తి ఉప్పొంగినప్పుడు మనిషియొక్క భావనలలో, పనులలో ఆశ్చర్యజనకమైన మార్పువస్తుంది. దురుపగయోగమవుతున్న సామర్థ్యమును సదుపయోగము వైపు మళ్ళించడము వంటి సత్పరిణామాలు ఉత్పన్నమౌతాయి. వాటికే 'సత్యయుగము' తిరిగివచ్చుట అనే పేరు ఇవ్వబడినది.

విజ్ఞానము ఇకముందుకూడా అనర్థాలనే కలిగిస్తూ వుంటుందని అనుమానాలు ఇక ఎవరూ పెట్టుకోరాదు. ఎందుకంటే ఖనిజాలు, చమురులు, విద్యుదుత్పాదన వంటి ప్రవాహాలన్నీ ఎండిపోయినప్పుడు విజ్ఞానము ఎలా జీవించి వుండగలదు? ప్రజలు తిరిగి ప్రాకృతిక జీవితాన్ని అలవరచుకోవలసి వస్తుంది. అప్పుడు ఎలాంటి వికృతుల

అభివర్ధనకు అవకాశమే వుండదు.

విజ్ఞానము జీవించే వుంటుంది. కానీ దాని పేరు భౌతికవిజ్ఞానము కాదు, ఆధ్యాత్మికవిజ్ఞానమౌతుంది. ఈ ఆధారాలన్నీ అనుసరించటంతోనే ఈనాడు అత్యంత భయావహంగా కనిపించే సమస్యలన్నీ పరిష్కరించబడతాయి. వేటి లోటువలన మనిషి అతిశయముతో, ఉద్విగ్నతతో, ఆశంకలతో వ్యాకులపడుతూ కనపడుతున్నాడో ఆ ఆవశ్యతలన్నింటిని ప్రకృతి పూర్తిచేస్తుంది. రాబోయే శతాబ్దములో యుద్ధాలు వుండవు. మహమ్మారీలు వ్యాపించవు. జనాభా పెరుగుదల వలన వస్తువులు తక్కువ అవుతున్నాయని చింతించవలసిన పనిలేదు. మేలుకొన్న మహిళ అనావశ్యకమైన సంతానోత్పాదనలను స్వయంగా తిరస్కరిస్తుంది మరియు నాశనమైపోతున్న శక్తిని, సమృద్ధిని, సద్భావనల అభివృద్ధికొరకు పూర్తిగా వుపయోగిస్తుంది. నారీ ప్రధానంగా వుండే 21వ శతాబ్దము సర్వస్వతి, లక్ష్మీ మరియు దుర్గల సంయుక్తశక్తి ద్వారా క్రియాకలాపాలను చేయడము చూస్తాము. శిక్షమాత్రము కేవలం కడుపు నింపుకొనుటకు వుండదు. దాని అభినవ స్వరూపము వ్యక్తులను ప్రామాణికంగా, ప్రఖరముగా, ప్రతిభాసంపన్నులుగా తయారుచేయటానికి పూర్తి బాధ్యత వహిస్తుంది.

ఇదంతా ఎలా సంభవమౌతుంది? ఈ ప్రణాళికలు ప్రత్యక్ష స్వరూపము తెలుసుకోవల్సిన, అడుగవల్సిన అవసరము లేదు. అదృశ్యజగత్తులో వ్యాపించియున్న దైవీచేతన నిష్పత్తి వర్తమాన



పరిస్థితులయొక్క ప్రాణచేతన ఆధారంగా అసాధారణ రూపంలో ఉప్పొంగుతుంది మరియు ఇటువంటి పరివర్తన అనాయాసంగానే జరిగిపోతుంది. దీనినే వసంతము యొక్క అభినవ అభియానము అని చెప్పవచ్చును లేదా ఉజ్జ్వలభవిష్యత్తును వెంటతీసుకొచ్చే సత్యయుగ పునరాగమనము అని చెప్పవచ్చును. 21వ శతాబ్దముయొక్క ఉజ్జ్వల భవిష్యత్తు ఈ ఆధారాలను వెంటతీసుకుని అవతరిస్తుంది. దీనియొక్క పృష్ఠభూమియే ఈనాడు తయారుచేయబడుతున్నది.

****************

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 6

## పరివర్తన యొక్క గొప్ప క్షణములు

మూల్యము :

అక్షరకూర్పు : శ్రీమతి లక్ష్మి రాజగోపాల శ్రీమతి సరోజిని ఒంగోల
డిజైన్ : వై.హెచ్.ఎస్.ప్రసాద్, హైదరాబాద్.

ప్రకాశకులు : హిందీ: యుగనిర్మాణయోజన, గాయత్రీ తపోభూమి, మథుర

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)

2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)

3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)

4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)

5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)

6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)

7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)

8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)

9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)

10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)

11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)

12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)

13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)

14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్థసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్థ్ సాధనా)

15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)

16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)

17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)

18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)

19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)

20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)